

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 25, జూన్ 2024 | 16 పేజీలు


## అధికారులు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలి



### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అధికారులందరూ సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి

16లో



# చినుకు చింత

- కరుణ చూపని వరణుడు
- వేసిన గింజలు మొలకెత్తని పరిస్థితి
- ఆందోళన అన్నదాతలు
- మళ్లీ వేద్దామంటే పదును లేక పాట్లు
- దుక్కులు దున్ని దిక్కులు చూస్తూ
- తొలకరి కోసం ఎదురుచూపులు
- దాటిపోతున్న విత్తన సమయం

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

వర్షాకాలం మొదలైనప్పటి నుంచి తుఫాన్, వాయుగుండాలు, ఉపరితల ఆవర్తనం ఏవీ ఉమ్మడి వరంగల్ జిల్లాపై ప్రభావం చూపలేదు. వరణుడు పగబట్టినట్టున్నారు. రుతుపవనాలు మొదలై రెండు వారాలు గడుస్తున్నా రైతులు వర్షాల కోసం ఎదరు చూస్తున్నారు. ఈ వారంలో కొద్దిపాటి వర్షం మినహాయిస్తే వరణుడు కరునించక వర్షాలు పూర్తిగా ముఖం చాటేశాయి. విత్తన కాలం ఇప్పటికే సగం దాటిపోయింది. జూన్ మొదటి వారంలో కురిసిన కొద్దిపాటి వర్షానికి రైతులు దుక్కులు దున్నుకొని ఎదురుచూస్తున్నారు. ఈ నెలఖరు వరకు

వివరాలు 2లో..



# ఆగని ఇసుక దందా..

- తగ్గుతున్న భూగర్భ జలాలు
- పట్టించుకోని అధికారులు

*పరకాల-ప్రభాతవార్త:*

పరకాల పట్టణంలో ఇసుక దందా వ్యాపారము ఆగడం లేదు. దానికి అడ్డుకట్ట వేసే నాధుడే కరువ య్యాడు. పట్టణంలో కొందరు ఇసుక డంపులను ఏర్పాటు చేసుకొని ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు పగలు రాత్రి అక్రమంగా సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని అలాగే వ్యవసాయ బోర్లు కూడా పని చేయడం లేదని రైతులంటున్నారు. అక్రమంగా ఇసుక రవానా జోరుగా సాగుతున్న కూడా కనీసం పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు స్పందించక పోవడం చాలా విడ్డూరంగా ఉన్నదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు. అధికారుల కళ్ళ ముందే బహిర్గతంగా అక్రమంగా ఇసుక రవానా జరుగుతున్న మమ్ములను పట్టుకునే నాధుడే లేదని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటు న్నారు. ఇసుక రవాణా ఒక పెట్టుబడి లేని వ్యాపా రంగగా కొనసాగుతుందని ప్రజలు అంటున్నారు. ఒకపక్క కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా ఇసుక రవాణా చేస్తే అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని ప్రజలు అంటున్నారు. ఇసుక రవానా చేసే యజమానులది ఆడింది ఆట పాడింది పాటల కొనసాగుతోందని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్,

8లో..



# పేరుకే నిషేధం జోరుగా గుట్కా అమ్మకాలు





8లో..

### మామూళ్ల మత్తులో అధికారులు

*పరకాల-ప్రభాతవార్త:*

పేరుకే నిషేధం... అంతా బహిరంగం..! పరకాల డివిజన్‌లో ఏ మూలకు వెళ్లినా...ఏ గల్లికి చూసినా గుట్కా ప్యాకెట్లు...!! పాన్ మసాలా, అంబర్ ఖైనీ..ఒక్కటా రెండా..జనం ప్రాణాలను నమిలేస్తున్న ఇలాంటి అనేక బ్రాండ్లు అక్కడా ఇక్కడా అనే తేడా లేకుండా అన్ని చోట్లా యధేచ్ఛగా విక్రయిస్తున్నారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గుట్కా దందా జోరుగగా

# మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్

*నర్సంపేట, ప్రభాతవార్త*

నర్సంపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలిసి ఎన్ఎంసి(నేషనల్ మెడికల్ కౌన్సిల్) ప్రతినిదులు మెడికల్ కళాశాల పరిశీలన నిర్వహించారు. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం ఉండాల్సిన వాటిపై ఆరా తీశారు. కళాశాల నిర్వాహణ, ఆసుపత్రిలో సేవ లందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర



8 పేజీలో

# ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక

**-వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి**

*వరంగల్, ప్రభాతవార్త:*

ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్షాకాలం నేపథ్యంలో ముంపు నివారణకు చేపడుతున్న అభివృద్ధి పనులు, కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ముంపు ప్రాంతాలలో నివారణ కొరకు చేపట్టి పూర్తయిన, ఇంకను కొనసాగుతున్న పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్షించి వాటిని త్వరితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామ, మండలాల వారీగా రహదారులు, మైనర్ ఇరిగేషన్ పనుల పెండింగ్ వర్క్స్, ముంపు ప్రాంతాల వివరాలు సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్,




విద్యుత్తు శాఖ, మున్సిపాలిటీ, నీటి పారుదల, విపత్తు నివారణ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పని చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్డిఒ కౌసల్యా దేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ కృష్ణవేణి, పంచాయతీరాజ్, విద్యుత్తు శాఖ, మున్సిపల్, వైద్య, ఆరోగ్య, నీటి పారుదల, విపత్తు నివారణ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు చింత

**మొదటి పేజి తరువాయి**

వర్షాలు పడకపోతే విత్తన సమయం దాటిపోయి ఆలస్యంగా వేసే విత్తనాలతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

**వాడిపోతున్న విత్తనాలు..**

వానకాలం పంట సీజన్ ప్రారంభమై నెలరోజులు కావస్తున్నా.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. తొలకరి జల్లు లను నమ్ముకుని వేసిన విత్తనాలు మొలకెత్త లేదు. మొలకెత్తిన మొక్కలు ఎండలకు వాడిపోతున్నాయి. ఇక కొత్త విత్తనాలు వేసేందుకు భూమిలో పదను లేదు. కాగా, దుక్కులు దున్నుకుని వర్షం ఎప్పుడు పడుతుందా.. విత్తనాలు ఎప్పుడు వేద్దామా అని రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నారు.

**తీవ్ర వర్షాభావం..**

వర్షాకాలం సీజన్‌ను పరిశీలిస్తే ప్రతిసారి రుతుపవనాలు రావటానికి ముందు మే నెల చివరి వారంలో తప్పకుండా ఒకటి రెండు భారీ వర్షాలు పడుతాయి. ఈ వర్షాలకు విత్తనాలు వేసేందు కోసం రైతులు భూములను సిద్ధం చూసు కుంటారు. మృగశిర కార్తె మొదలై 15 రోజులు గడుస్తున్నా వర్షాలు పడకపోవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో తీవ్రమైన వర్షాభావం నెలకొంది. వర్షాల కోసం అన్నదాతలు ఆకాశం వైపు దిగాలుగా చూస్తు న్నారు.

**వర్షాల కోసం ఎదురుచూపు..**

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికంగా వరి,పత్తి పంటలు సాగుచేస్తున్నారు. వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు విత్తనాలు తెచ్చుకుని వర్షం కోసం కొద్ది రోజులుగా ఎదురుచూస్తున్నారు. పచ్చి రొట్ట విత్తనాలు కూడా పొలాల్లో చల్లకుండా ఎదురుచూస్తున్నారు. జూన్ మొదటి వారంలో మొదలైయ్యే పత్తి విత్తనాల సాగు మూడో వారం నడుస్తున్న విత్తలేదు. మరో పది రోజులు గడిస్తే విత్తనం చేసే కాలం దాటిపోతుందని, అదను దాటిన తర్వాత విత్తనాలు వేస్తే దిగుబడి తగ్గి తీవ్ర నష్టం జరుగుతుందని రైతులు మదనపడుతున్నారు. మరుడుకరుణించి ఈ రెండు మూడు రోజుల్లో బలమైన వర్షాలు కురిపించాలని రైతులు వేడుకుంటున్నారు.

**మండలాల వారీగా సాగు వివరాలు**

| మండలం | పత్తి | వరి | మొక్కజొన్న |
|---|---|---|---|
| వరంగల్ | 1,468 | 412 | 95 |
| సంగెం | 15,079 | 8,811 | 739 |
| రాయపర్తి | 13,613 | 23,146 | 126 |
| పర్వతగిరి | 8,506 | 15,420 | 12 |
| చెన్నరావుపేట | 10,413 | 8,423 | 541 |
| దుగ్గొండి | 13,358 | 4,838 | 342 |
| గీసుగొండ | 14,820 | 4,096 | 890 |
| ఖానాపురం | 3,324 | 17,357 | 357 |
| నల్లబెల్లి | 10,847 | 10,239 | 316 |
| నర్సంపేట | 7,735 | 10,848 | 473 |
| నెక్కొండ | 11,097 | 12,135 | 467 |
| ఖిలావరంగల్ | 3,731 | 2,470 | 192 |
| వర్ధన్నపేట | 80,838 | 16,704 | 131 |

# బల్దియాకు బారులు తీరిన బాధితులు

**కిక్కిరిసిన ప్రజావాణి**

**సెంచరీ దాటిన వినతులు**

**గ్రీవెన్స్ ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి**

**వినతులు స్వీకరించిన బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

*పోచమ్మ మైదాన్, జూన్ 24, ప్రభాతవార్త*

ఎన్నికల నియమావళి కారణంగా రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు దాదాపు నాలుగు నెలలుగా బల్దియాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడంతో నగరంలో అప్పటికే ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులకు అధికారులు పరిష్కారం చూపకపోవడంతో మిగిలి ఉన్న ఫిర్యాదులతో నగరవాసులు ప్రజావాణికి తరలి వచ్చారు. ప్రతి సోమవారం నగర పాలక సంస్థలో నిర్వహించే ప్రజావాణికి నగర ప్రజలు గంపెడంత ఆశతో నగర కమిషనర్‌కు వినతిలు ఇవ్వడానికి బారులు తీరారు. బల్దియా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ విభాగం 340, ఇంజనీరింగ్ 272, ఎలక్ట్రికల్ 124, ప్రాపర్టీ టాక్స్ 151, డి.ఆర్ఎఫ్ 45, పెన్షన్ 06, హార్టికల్చర్ 157, కుడాకు సంబంధించి 22 సెప్టిక్ ట్యాంక్ 05, వివిధ



పథకాల గురించి 58 గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, ఫిర్యాదులు ఏ దశలో ఉన్నాయో తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని, కోర్టు కేసులు ఉంటే ఏటిఆర్ సమర్పించాలని సూచించారు. దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా ఫిర్యాదులో ఏమైనా సమస్యలు ఉంటే అక్కడే రాయాలని కమిషనర్ అధికారులకు సూచించారు. వివిధ విభాగాల వారీగా మొత్తం 154 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, ఎస్ఈ కృష్ణారావు, సిఎంహెచ్ఓ డా.రాజేష్, సిటి ప్లానర్ వెంకన్న, డిఎఫ్ఓ శంకర్ లింగం, హెచ్ఓ రమేష్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, డిసిపి ప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలు ఆపి.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్‌రావు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిఆర్ఎస్ పార్టీలకు చెందిన హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు గత 20రోజులుగా ఒకరిపై మరోకరు ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్నారే తప్పా.. ప్రజా సమస్యలను పట్టించు కోవడంలేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు సోమవారం ఒక ప్రకటనలో ఇరు పార్టీల నాయకులను తీవ్రంగా దుయ్యబట్టారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై రామగుండం నుండి తరలిస్తున్న ఫ్లైయాష్‌లో లక్షలాది రూపాయలు తీసుకున్నాడని, గత 20రోజులుగా ఆరోపణలు చేసిన వ్యక్తికి నేటి వరకు పొన్నం ప్రభాకర్ స్పందించ కపోవడం పలు అనుమా నాలకు తావి స్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ నాయ కులు రాజకీయాలు ఆపి, నియోజకవర్గ ప్రజాసమస్యలపై దృష్టి పెట్టాలని సంపత్‌రావు డిమాండ్ చేసారు. రాబోయే రోజుల్లో రెండు పార్టీలకు హుజురాబాద్



## మారుమూల గ్రామాల
# అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం...

**53లక్షలతో నిర్మించిన భోజనశాల**

**ప్రారంభించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్**

*టేకుమట్ల, జూన్ 24, ప్రభాతవార్త*



మారుమూల గ్రామాలలో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు సోమవారం అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో జెడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో సుమారు 54లక్షల రూపాయలతో నిర్మించిన భోజనశాలను ప్రారంభించారు. అనంతరం భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యానారాయణరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేస్తుందిఅని శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణరావు అన్నారు. రాబోయే రోజుల్లో భూపాలపల్లి నియోజక వర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని భూపాలపల్లి శాసన సభ్యులు సత్యనారాయణరావు పేర్కొన్నారు. రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు త్వరలోనే 2500 రూపాయలను అమలు చేయుటకు విధివిధానాలు తయారయ్యాయని త్వరలోనే ప్రతి మహిళకు వారి వారి అకౌంట్లో డబ్బులు జమవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, టేకుమట్ల ఎంపిడివో పనస అనిత, టేకుమట్ల మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ, టేకుమట్ల ఎంపిటిసి ఆది సునీత రఘు, టేకుమట్ల మాజీ సర్పంచ్ పోలాల సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య, అడగని రామారావు, వంగ నరేష్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అజర ఆస్పత్రిలో 'కార్డియో పల్మోనరీ, వెస్టిబ్యులర్ రిహాబ్ విధానాలు'పై సిఎంఇ

*పోచమ్మ మైదాన్, జూన్ 24, ప్రభాతవార్త*

అజర ఆస్పత్రిలో 'కార్డియో పల్మోనరీ వెస్టిబ్యులర్ రిహాబ్ (పునరావాస) విధానాలు'అనే అంశంపై కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.ఆర్. సురేష్ (పల్మనాలజిస్టు) డా.షఫీ (కార్డియాలజిస్టు), అజర ఆస్పత్రి లీడ్ ఫిజియో థెరపిస్టు డా.మమత ముఖ్య వ్యాఖ్యాతలుగా పాల్గొన్నారు. డా.ఆర్. సురేష్ పల్మోనరీ రిహాబ్ (పునరావాస) వైద్య విధానాలను వివరించారు. మూత్ర పిండాలు, గుండె, ఊపిరితిత్తుల సమస్యలు ఉన్న రోగులకు రిహాబిలిటేషన్ ఎలా అందించాలో వివరించారు. డా.పి.షఫీ కార్డియో రిహాబ్ పునరావాస విధానాల ప్రాధాన్యాన్ని దీని అవసరాన్ని వివరించారు. ఆయా పద్ధతులు మార్గదర్శకాలు ప్రాముఖ్యత గలవని తెలిపారు. ఈ సిఎంఇ కార్యక్రమంలో భాగంగా డా.మమత మాట్లాడుతూ రోగులకు వెస్టిబ్యులర్ రిహాబ్ పునరావాస విధానాలు ఎలా ఉపయోగ పడతాయో ఆచరణాత్మకంగా వివరించారు. ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. బి.శివసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అజర ఆస్పత్రి ఎల్లప్పుడు రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉందని, ఇలాంటి సిఎంఇ కార్యక్రమాలు వైద్యులకు నూతన సాంకేతికతను పరిచయం చేస్తాయని తెలిపారు. ఈ సిఎంఇ రోగులకు, వైద్యులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, రాబోయే రోజుల్లో ఇలాంటి మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడానికి ఆస్పత్రి సిద్ధంగా ఉందని ఆస్పత్రి ప్రతినిధులు తెలిపారు. అజర ఆస్పనరతిలో పునరావాస ఫిజియోథెరపీ సేవలు పొందడానికి ఆసక్తి ఉన్న వారు 9391009739 నెంబర్‌ను సంప్రదించాలనిన విజ్ఞప్తి చేశారు.



# సీజనల్ వ్యాధుల నివారణకు సమిష్టిగా కృషి చేయాలి

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలం సీజన్‌లో మండలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, సీజనల్ వ్యాధుల నివారణకు కృషి చేయాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం కోరారు. సీజనల్ వ్యాధులపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అన్ని లైజన్‌శాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీలో పరిసరాల పరిశుభ్రత, మురికి కాలువల పరిశుభ్రత ఎప్పటికప్పుడు నిర్వహించాలని, మురికి గుంటల్లో నీళ్ల నిల్వ లేకుండా చూసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని, ప్రతి శు క్రవారం డ్రైడేగా పాటించేందుకు ప్రజలకు అవసరమైన సూచనలివ్వాలని కోరారు. ఇందుకొరకు అందరు సమిష్టిగా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వీరస్వామి, అయోధ్యాపురం, తీగలవేణి పిహెచ్‌సిల వైద్యాధికారులు యమున, రాంబాబు, ఎంపిఓ చంద్రమోహన్, ఎస్‌యుఓ గోపిచంద్, ఎపిఎం రవీందర్, ఎపిఓ బన్సీలాల్, జిపిల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు




## కల్వల పాఠశాలల విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

*కేసముద్రం రూరల్,జూన్24,ప్రభాతవార్త*



మండలంలోని కల్వల ఎంపిపిఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా టై, బెల్టులు సోమవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ కల్వల ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందన్నారు. ప్రభుత్వం ఏకరూప దుస్తులు అందజేస్తున్నప్పటికీ పాఠశాల హెచ్.ఎం కళ్లెం వీరారెడ్డి, ఉపాద్యాయ బృందం ముందుకు వచ్చి విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. కళ్లెం వీరారెడ్డి మాట్లాడుతూ టై,బెల్టులతోపాటు త్వరలోనే టీషర్టులు, వ్యక్తిగత ఐడికార్డులు అందజేస్తామన్నారు. ఈ యేడాది విద్యార్థులకు నాణ్యమైన త్రాగునీటి కోసం ఆర్‌వో వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు కార్పోరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసి చైర్మన్ మార్గం మౌనిక, ఉపాద్యాయ బృందం లక్ష్మినారాయణ, గోవర్ధన్, సుమలత, స్వరూప, ఉమేశ్వర్, సాంబరాజు, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్‌టిలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## దేవేందర్ కుటుంబానికి ఆర్థికసాయం

*గూడూరు, జూన్ 24, ప్రభాతవార్త*



గిరిజన సంక్షేమశాఖలో పని చేస్తున్న సిఆర్‌టిలను రెగ్యులర్ చేస్తూ వారికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కలి ్పంచాలని సిఆర్‌టిల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మాలోతు సోమేశ్వర్, కోఆర్డినేటర్ దారావత్ బాలాజిలు డిమాండ్ చేసారు. ఈనెల 14న గూడూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ములుగు మండలం రాయినిగూడెం ఆశ్రమ పాఠశాల సిఆర్‌టి ఉపాధ్యాయుడు చుంచ దేవేందర్ కుటుంబ సభ్యులను అసోసియేషన్ ప్రతినిధులు పరామర్శించారు. ఈమేరకు దేవేందర్ స్వగ్రామమైన గూడూరు మండలంలోని పాతమచ్చర్ల గ్రామానికి వెళ్లిన ప్రతినిధులు దేవేందర్‌కు నివాళులర్పించారు. అసోసియేషన్ తరపున సేకరించిన రూ.82500లను దేవేందర్ కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా వారిద్దరు మాట్లాడుతూ దేవేందర్ అకాల మరణంతో ఆయన కుటుంబం రోడ్డుపాలైందన్నారు. దేవేందర్ కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, అతని భార్యకు సిఆర్‌టిగా ఉద్యోగం ఇవ్వాలని ఇప్పటికే గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శికి, డైరెక్టర్‌కు విన్నవించడం జరిగిందన్నారు. సిఆర్‌టిలకు ఉద్యోగ భద్రత లేక మానసికంగా కృంగిపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సిఆర్‌టిలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు పొడెం రవీందర్, బి శ్రీను, వి శంకర్, సుధాకర్, లాక్య, విజయభాస్కర్, పూర్ణయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మేకలు మృతి

*గణపురం, జూన్ 24, ప్రభాతవార్త*

గణపురం మండలంలోని కొండాపూర్ శివారులోని రంగారావుపల్లి గ్రామంలో 11కేవి విద్యుత్ తీగలు కిందికి ఉండడంతో మేత కోసం వెళ్లిన మేకలు విద్యుత్ తీగలకు తాకడంతో అదే గ్రామానికి చెందిన సాగర్ల నారాయణ, ఆషాఢపు తిరుపతికి చెందిన రెండు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. వాటి విలువ సుమారు రూ.30వేల వరకు ఉంటుందని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నష్టపరిహారం అందించేలా చూడాలని వారు కోరారు.

## క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు ఎంపిక ప్రక్రియ

*కేసముద్రం, జూన్ 24, ప్రభాతవార్త*



హైదరాబాద్ హకీంపేటలోని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కొరకు కేసముద్రం హైస్కూల్‌లో సోమవారం ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. కేసముద్రం, ఇనుగుర్తి మండలాల నుండి విద్యార్థుల ఎంపిక కొరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఇందుకొరకు నిర్వహించిన క్రీడా పోటీలను హెచ్ఎం బి రాజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్పోర్ట్స ్ కోటా కింద భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. ఎంపిక పోటీల్లో భాగంగా విద్యార్థుల ఎత్తు, బరువు, స్టాండింగ్ ప్రక్రియలతో పాటు బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, పరుగు పందెం, షటిల్ రన్, మెడిసిన్ బాల్ త్రో, ఫ్లెక్సిబిలిటి టెస్టు, మెడికల్ టెస్టులు నిర్వహించారు. రెండు మండలాల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఈనెల 29న మానుకోటలో జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఉంటాయని హెచ్ఎం తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో పిడిలు రాజేందర్, శంకర్, విజయచందర్, పద్మ, రామన్న, శ్రీనివాస్, నసీరుద్దీన్, మధుకర్‌లు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

### -కలెక్టరేట్ ముందు ధర్నా

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంవత్సర కాలంగా కోడిగుడ్ల బిల్లును చెల్లించడం లేదని, నెలల తరబడి ఇతర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, తక్షణమే ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, జిల్లా నాయకులు చెర్కు వసంత, మెక్కల వరమ్మ, కొంత భూలక్ష్మి, జె.రమ, లక్ష్మీ, లలిత, కృష్ణ, సుభద్ర, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్‌పార్టీ

*కేసముద్రం, జూన్ 24, ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు అన్నారు. కేసముద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణాలో రైతు రాజ్య స్థాపన కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రైతుల రుణమాఫీ అమలు చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ సభలో రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన విషయం తెలిసిందేనన్నారు. ఇందుకనుగుణంగా రైతుల రుణమాఫీ కొరకు రూ.31వేల కోట్లు కేటాయిస్తూ క్యాబినెట్‌లో శనివారం తీర్మానించి ఆగస్టు 15లోగా రుణమాఫీ అమలు చేసేందుకు తీసుకున్న నిర్ణయం రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపిందన్నారు. ప్రజాప్రభుత్వంలో ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందించి ప్రజల మదిలో కాంగ్రెస్‌పార్టీ చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో దస్రునాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, రావుల మురళి, కదిరి సురేందర్, సిహెచ్ వసంతరావు, సాంబయ్య, వెంకన్న, అయూబ్‌ఖాన్, సుధాకర్, నిరంజన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన కట్టుబడి ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం

**-రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ**

**-రుణమాఫీతో రైతుల కష్టాలు తీరుతాయి..**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

**-కాటారంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం**



కాటారం, జూన్ 24, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటలను మరోమారు నిలుపుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య అన్నారు. ఏకకాలంలో రైతులకు పంట రుణం రూ.2లక్షలు రుణమాఫీ చేయబోతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా సోమవారం కాటార మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం గత శుక్రవారం నిర్వహించిన క్యాబినేట్ సమావేశంలో రూ.రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో మాఫీ చేయాలని నిర్ణయించినందుకు గాను వారు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. సాహసోపేతమైన నిర్ణం తీసుకున్న ముఖ్యమంత్రికి రైతులు, రైతు అనుబంధ సంఘాలు ప్రత్యేకంగా అభినందించారు. రుణమాఫీ విధవిధానాలను మిగతా రాష్ట్రాలు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయన్నారు. రుణమాఫీతో రైతుల కష్టాలు తీరుతాయని, రాబోయే కాలంలో రైతే రాజు అవుతాడని ఎంపిపి పంతకాని సమ్మయ్య కొని యాడా రు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మహేష్ రవీందర్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్ష రాలు, ఎంపిటీసీ జా డీ మహేశ్వరి-రమేష్, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చీమల రాజు, మాజీ సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, అజ్మీర రఘురాం నాయక్, చీర్ల తిరుపతి రెడ్డి, చీమల వెంకటస్వామి, దబ్బెట రాజేష్, ఓబీసీ మండల అధ్యక్షుడు కొట్టె ప్రభాకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పసుల మొగిలి, మేడిపల్లి కిరణ్, మంత్రి ప్రభాకర్, ఓంసింగ్, జాగరి రాజబాపు, దుర్గం రాజబాపు, కుమ్మరి రమేష్, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## ఎల్‌ఓసీ అందజేత

మల్హర్‌రావు, జూన్ 24, ప్రభాతవార్త




మండలంలోని నాచారం గ్రామానికి చెందిన మహమ్మద్ సిద్ధిక్ ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సహాయం కొరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కోరగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్‌బాబు బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.50వేల ఎల్‌ఓసి మంజూరు చేయించి సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మహమ్మద్ సిద్ధిక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కోరిన వెంటనే సహాయం అందించిన మంత్రి శ్రీధర్‌బాబుకు సిద్ధిక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చదివిన బడిపై మమకారం చాటుకున్న పూర్వ విద్యార్థులు

**-తాడిచర్ల పాఠశాల అభివృద్ధి కోసం**

**1993-94 పది విద్యార్థుల విరాళం**



మల్హర్‌రావు, జూన్ 24, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1993-94విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు తాము చదివిన పాఠశాలపై మమకారాన్ని చాటుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల అభజవృద్ధి కోసం తమవంతు సహాయంగా రూ.15,116ల విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కరరావుకు సోమవారం అందజేశారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు మాట్లాడుతూ..తాము చదివిన పాఠశాల అభివృద్ధి కోసం తమకు తోచిన సాయం చేసిన పూర్వ విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ఇట్టి రూపాయలను పాఠశాల ఆవరణలో పూల మొక్కలతో ఉద్యానవన నిర్మాణానికి ఉపయోగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోడిమ్యాల భాస్కర్, పైడాకుల సంపత్, రమేష్, బొంతల రాజు, కుంట సదానందం, గర్రెపల్లి రమేష్, బుర్ల శ్రీను, పులిగంటి రామన్న, బండి రాజశేఖర్, వేముల సదానందం, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మల్హర్‌రావు, జూన్ 24, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి చింతలపల్లి మలహాల్ రావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ..ప్రసుత్త వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ముఖ్యంగా పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జడ్పీటీసీ అయిత కోమల-రాజిరెడ్డి మాట్లాడుతూ..తొలకరి వర్షం కురిసిన నేపథ్యంలో వ్యవసాయ అవసరాల కోసం ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడా లని సిబ్బందిని కోరారు. సమావేశంలో ఎంపిడిఓ శ్యాంసుందర్, తాసీల్దార్ రవికుమార్, ఏపిఓ విక్రమ్ కుమార్, వ్యవసాయాధికారి అత్తే సుధాకర్, వైద్యాధికారి డాక్టర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా సొసైటీ రాజకీయం..!

**-ఛైర్మన్‌పై అనర్‌మత వేటు..**

**-వైస్ ఛైర్మన్ రాజీనామా..?**

**-వేగంగా మారుతున్న రాజకీయం..నేడు ఎంసీ మీటింగ్**

మల్హర్‌రావు, జూన్ 24, ప్రభాతవార్త




మండలంలో నిత్యం వివాదాలతో వార్తల్లో ఉండే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మరె మారు రాజకీయం రసవత్తరంగా మారింది. 2021ఫిబ్రవరిలో అధికారం చేపట్టిన పాలకవర్గం ఏడాది గడవకముందే అవినీతి మరక అంటించుకుంది. ఛైర్మన్ చెప్యాల రామారావు, ముగ్గురు సిబ్బందిపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు రావడంతో డిసిఓ అప్పట్లో వారిని పక్కన పెట్టారు. ఆవిషయం అప్పట్లో సొసైటీని తీవ్రంగా కుదిపేసింది. సంవత్సరకాలం తర్వాత హైకోర్టు స్టే ఆర్డర్‌తో మళ్లీ పదవి చేపట్టిన చెప్యాల రామారావుకు కొన్ని నెలలకే అవిశ్వాసం తీర్మాణ రూపంలో, ఇటీవల మరోసారి పదవి గండం వచ్చినప్పటికీ బిఆర్ఎస్ డైరెక్టర్‌ల మద్ధతుతో పదవి నిలుపుకున్నారు. అది జరిగి నెలలు గడువకముందే సొసైటీ అనుబంధ బ్యాంక్ అయిన కేడీసీసీలో గృహ రుణం తీసుకొని డిఫాల్టర్‌గా మిగిలిపోయారని, సంఘంలోని ఓ డైరెక్టర్ ఫిర్యాదుతో సహకార చట్టం ప్రకారం ఈనెల 22న జిల్లా సహకార అధికారి ఛైర్మన్‌పై అనర్హత వేటు వేశారు. దీంతో ఖాళీ అయిన ఛైర్మన్ కూర్చీ కోసం రాజకీయం రసవత్తరంగా సాగుతుందని. ఇదంతా ఒక ఎత్తు అయితే పదవిలో ఉన్న వైస్ ఛైర్మన్ తన పదవికి రాజీనామా చేయడం మరో మలుపు. దీంతో మండల వ్యాప్తంగా సొసైటీలో ఏం జరుగుతుందని తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నేడు(మంగళవారం) సొసైటీ కార్యాలయంలో ఎంసీ మీటింగ్ జరుగనుంది. దీంతో ఛైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందో అన్న చర్చ తీవ్రంగా నడుస్తుంది. నూతన ఛైర్మన్‌గా ఎవరు పదవి బాధ్యతలు చేపడతారో నేడు తేలనుంది.

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం..రైతు సంక్షేమం

**-ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీపై సంబరాలు**

**-ముఖ్యమంత్రి, మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం**

మల్హర్‌రావు, జూన్ 24, ప్రభాతవార్త

మండలకేంద్రమైన తాడిచర్ల ప్రధాన కూడలిలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య ఆధ్వర్యంలో ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి సంబరాలు నిర్వహించుకున్నారు. సంబరాల్లో పాల్గొన్న ఎంపిపి చింతలపల్లి మలహాల్‌రావు మాట్లాడుతూ..ఇచ్చిన మాటకు కట్టుకబడి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాటను నిలబెట్టుకున్నారన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతు సంక్షేమ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అయిత రాజిరెడ్డి, వైస్ ఎంపిపి బడితల స్వరూపజ మల్లారం ఎంపిటీసీ అవిర్నేని ప్రకాష్ రావు, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, సింగిల్‌విండో డైరెక్టర్ ఒన్న తిరుపతి రావు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, తాడిచర్ల గ్రామశాఖ అధ్యక్షుడు కేసారం చంద్రయ్య, మండల యూత్ నాయకుడు గడ్డం క్రాంతి, మేనం శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీ తిర్రి సమ్మయ్య, పార్టీ సీనీయర్ నాయకులు అశోకరావు, లింగంపల్లి నర్సింగరావు, బండి స్వామి, కిషన్ నాయక్ పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆవిష్కరణలో అయోధ్య ఎన్నికల విజయంపై మాట్లాడింది మీరు కాదా!

-ఉద్యోగ నియామకాలు మెగా డిఎస్సిపై మాట్లాడింది మీరు కాదా!

-ఆరు గ్యారెంటీలు ఎన్నికల హామీలు ఏమయ్యాయి?

-రాజకీయం చేసింది కాంగ్రెస్: జెడ్పీ చైర్మన్ సుధీర్

భీమదేవరపల్లి ప్రభాతవార్త:



మాణిక్యపూర్‌లోని అంబేద్కర్ ఆవిష్కరణ సభలో రాజకీయం చేసింది కాంగ్రెస్ అని జెడ్పీ చైర్మన్ సుధీర్ మండిపడ్డారు. సోమవారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పి చైర్మన్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆవిష్కరణ సభలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అయోధ్యలో గెలిచిన సీటుపై మాట్లాడింది మీరు కాదా. టీచర్ ఉద్యోగాలు నియామకంపై మాట్లాడింది మీరే కదా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలో హామీలలో నెరవేర్చినవి ఎన్ని ప్రశ్నించారు. దళిత సామాజిక వర్గానికి అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12 లక్షలు ఇవ్వాలని కేబినెట్‌లో మాట్లాడాలని సలహా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఆ విగ్రహ ఆవిష్కరణ సభలో మైక్ తీసుకోమని అనడం అమానుషం కాదా తీవ్రంగా ఖండిస్తున్నామని అగ్రహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అప్పని బిక్షపతి, మాడుగుల అశోక్, ఐలేష్, చిరంజీవి తదితర బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త ఎల్కతుర్తి:



మండలం దండేపల్లి గ్రామానికి చెందిన చొక్కం శ్రీదేవి సఫాయి పని చేస్తూ అకస్మాత్తుగా మరణించడంతో చొక్కాం శ్రీదేవి, కట్కూరి ఐలమ్మ వారి కుమారుడైన కట్కూరి రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్ అన్నారు. వారు మాట్లాడుతూ.. మానవత్వంతో భగవంతుని యొక్క ఆశీస్సులతో నిరుపేద కుటుంబాలకు సహాయం చేయాలని సంకల్పంతో పొన్నం యువసేన అనే పేరుతో నిరుపేద కుటుంబాలకు సాయంగా 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు వారు తెలిపారు. తంగేళ్లపల్లి రమేష్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి సంపత్, ప్రధాన కార్యదర్శి కట్కూరి శ్రీనివాస్, లీగల్ సేల్ సభ్యులు గడ్డం విష్ణువర్ధన్, పుప్పాల గంగాధర్, కట్కూరి అనిల్, కట్కూరి రానా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగంలో శ్రమదానం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 24 ప్రభాతవార్త :

కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం విద్యార్థులు, పరిశోధకులు, విభాగాధిపతి ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రభుత్వ పాలన విభాగాధిపతి ప్రొ.పెదమళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభ్యున్నతికి విద్యార్థులందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ చెట్లను పెంచడం ద్వారా విశ్వవిద్యాలయం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలియచేశారు. ఈకార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు, డాక్టర్ ఆరుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ మోహన్, పరిశోధక విద్యార్థులు విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు జియాలజి పార్ట్‌టైం అధ్యాపకులు

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 24 ప్రభాతవార్త :



కేయూ జియాలజీ విభాగం పార్ట్‌టైం అధ్యాపకులు డాక్టర్ కె.సాయికృష్ణకు యూనివర్సిటీ ఆఫ్ అడిలైడ్, ఆస్ట్రేలియా చే నిర్వహించే అంతర్జాతీయ సదస్సు ఈనెల 26 నుంచి జూలై 3వరకు, జాయోలాజికల్ క్షేత్ర పరిశోధనలో పాల్గొనడానికి నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది. ఇందుకు గాను డాక్టర్ కె.సాయికృష్ణ ఈనెల 25వ తేదీ మంగళవారం రోజున ఆస్ట్రేలియా బయలుదేరనున్నట్లు తెలిపారు. ఇంతవరకు డాక్టర్ కె.సాయికృష్ణ ఆస్ట్రియా, ఆస్ట్రేలియా, సింగపూర్, టర్కి మొదలగు దేశాలలో నిర్వహించే అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించారు. అంతేగాకుండా 17పరిశోధన పత్రాలను దేశ, అంతర్జాతీయ జరనల్స్ లో ప్రచురించారని రిసెర్చ్ సూపర్‌వైజర్, విభాగ అధిపతి ప్రొ.ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఇందుకు కాకతీయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్ ప్రొ.పి.మల్లారెడ్డి, జియాలజి విభాగం అధ్యాపకులు, నాన్‌టీచింగ్, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## గాడి తప్పిన రెవెన్యూ!

-ఫైల్ కదలాలంటే డబ్బులివ్వాల్సిందే

-ఆఫీసులో పైరవీకారులదే రాజ్యం

పరకాల-ప్రభాతవార్త:



మండల రెవెన్యూ శాఖ గాడి తప్పుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నా యి. కార్యాలయంలో ఏ పని కావాలన్నా డబ్బులు ఇస్తే పని జరగడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ విభాగంలో అవినీతి తిష్టవేసినట్లుగా కనిపిస్తోంది.గత కేసీఆర్ ప్రభుత్వం తహసీల్దార్ కార్యాలయంలో ధరణి భూముల రిజిస్ట్రేషన్ వ్యవస్థ తీసుకవచ్చిన సంగతి తెలిసిందే.ఈ వ్యవస్థనే ఆసరాగా చేసుకుని కొందరు రెవెన్యూ అధికారులు అవినీతికి తెగబడుతున్నారని తెలుస్తోంది.ధరణి రిజిస్ట్రేషన్ వ్యవస్థ మండల డిప్యూటీ తహసీల్దార్ పర్యవేక్షణలో కొనసాగుతోంది.భూముల రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్న వారు డిప్యూటీ తహసీల్దార్‌ను సంప్రదించాలి.భూములను వారసుల పేరుపై మార్చిడి చేయాలన్నా ఈ అధికారి అనుకుంటేనే జరుగుతోంది.రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఏ పని కావాలన్నా డబ్బులు ఇస్తే సంతకాలు పూర్తి అవుతాయని అధికారిపై విమర్శలు రావడం గమనార్హం.వివిధ పనుల కోసం వచ్చిన రైతులు ఫిర్యాదు దారులు తమ పనుల కోసం రోజంతా కార్యాలయ పరిసరాల్లో చెట్ల కింద పడిగాపులు కాస్తున్నారు.అయినా కూడా అధికారి వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి.ఇదిలా ఉండగా ఈ అధికారి మధ్యవర్తులను ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలను సాగిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి.మధ్యవర్తి ద్వారా డబ్బులు అందిన తరువాత రైతుల పనులు జరుగుతున్నాయని తెలుస్తోంది.కొన్ని చోట్ల రైతులు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ఒడిగట్టిన సంఘటనలు జరిగాయి.ఇంత జరిగినా కూడా అధికారులు తీరు మార్చుకోకుండా మరింత రెచ్చిపోతున్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఏకకాలంలో రైతుల రుణమాఫీ సాహసోపేత నిర్ణయం

పరకాల, జూన్ 24, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకకాలంలో రైతుల రుణమాఫీ చేయడం సాహసోపేత నిర్ణయమని ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసి తీరుతారని అన్నారు.రాష్ట్రంలో రూ.31వేల కోట్లతో రైతులు తీసుకున్న రుణాలు మాఫీ చేసేందుకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ నాలుగు విడదల చేయగా వడ్డీలకే సరిపోయిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నాలుగు నెలల్లో నెరవేరుస్తున్నారని అన్నారు. రుణమాఫీ చేయడం పట్ల చంద్రమౌళి హర్షం వ్యక్తం చేశారు.




## నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

-ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి

ప్రభాతవార్త-బాలసముద్రం:



నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి,నీట్ పరీక్ష మళ్లీ తిరిగి తక్షణమే నిర్వహించాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి డిమాండ్ చేశారు.ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మాస్ సావిత్రి మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై బహిర్గతం కావద్దని దురుద్దేశంతో హుటాహుటిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలె విడుదల రోజున నీట్ పరీక్ష ఫలితాలను ఆగమేఘాల మీద విడుదల చేసి విద్యార్థుల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేశారు అని మాస్ సావిత్రి ఆరోపించారు.ఎన్టీఏ వైఫల్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో నెట్టి వేయబడిందని ఆమె అన్నారు.ఈ ఉదంతంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి,తిరిగి మళ్లీ నీట్ పరీక్ష నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు పిలుపునిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా నాయకులు పొలబోయిన రాజు, పిట్టల సాయి, బన్నీ, సృజిత్ పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్‌టిసి వరంగల్ నూతన రీజినల్ మేనేజర్‌ను కలిసిన ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ కమిటీ

ప్రభాతవార్త-బాలసముద్రం:



డి.విజయభాను పదోన్నతి పై వరంగల్ రీజినల్ మేనేజర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమవారం టీజీఎస్ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్ రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో మరియు ఈయు ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిసిన రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌డి ఖలీల్, ఎం.శ్రీనివాస్, వివిధ డిపోల నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన ఆర్ఎంని సన్మానించి ఘనస్వాగతం పలికారు.

## విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు ప్రారంభించిన హనుమకొండ డిఎం

భీమదేవరపల్లి ప్రభాతవార్త:

మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు హన్మకొండ డిఎం ప్రారంభించారు. సోమవారం ముల్కనూర్ బస్టాండ్ నందు హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం కన్నారం నుండి ముల్కనూర్ వరకు నడిచే ఆర్టీసీ బస్సును అతిథులు డిఎం శ్రీధర్మా సింగ్ ముల్కనూర్ ఎస్సై సాయిబాబా సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం అతిథులను స్థానిక నాయకులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కొలుమూరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, మాచర్ల సదానందం, దస్తరి కిషోర్, గుడి కందుల రాజు, శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశలన్నీ అక్కపైనే

మారేడు గొండ చెరువు మరమ్మత్తుకు నోచుకునేనా ?

ఫైనాన్స్ క్లియర్ కావడంలో జాప్యం

కట్ట మరమ్మతుకు మంత్రి సీతక్క కృషి

నిధులకు అక్క పైనే రైతుల కోటి ఆశలు

ఈఎన్‌సి లో జాప్యానికి కారణాలేంటి ?

10 గ్రామాల రైతులు నష్టపోతున్న వైనం

ఈ సీజన్‌కు మరమ్మతులు చేపట్టాలని రైతుల వినతి

కట్ట మరమ్మతుకు రూ. 4.39 కోట్లతో ప్రతిపాదనలు

రింగ్ బండ్ ఏర్పాటు చేయాలన్నా రూ.1 కోటి 50 లక్షలు

ఇప్పటికే రెండు పంటలు నష్టపోయిన నిరుపేద రైతులు



**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలలోని లక్ష్మీదేవిపేట రెవెన్యూ శివారులోని మారేడు గొండ చెరువు మరమ్మతుకు నోచుకోక పోవడంతో ఆయకట్టు రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే రెండు పంటలు గత ఖరీఫ్, రబీ సీజన్‌లు నష్టపోయిన రైతులు ఈ ఖరీఫ్ సీజన్ కూడా నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందా అని రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చెరువు కట్టను ఎలాగైనా మరమ్మతు చేయించాలనే లక్ష్యంతో ఉన్నట్లు గా తెలుస్తుంది. అయితే కట్ట మరమ్మతుకు రూ. 4 కోట్ల 39 లక్షల ఐబి అధికారులు ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు ఈఎన్‌సికి పంపారు. అయితే నిధుల మంజూరులో జాప్యం జరుగుతున్నందన రైతుల అభ్యర్థన మేరకు మంత్రి సీతక్క చెరువు కట్ట పరిస్థితిని పరిశీలించాలని అప్పటి కలెక్టర్ ఇలా త్రిపాఠి ని ఆదేశించగా ఆమె ఫీల్డ్ విజిట్ చేసి ఐబి అధికారులతో మాట్లాడారు. కట్టను తాత్కాలికంగా మరమ్మతు చేయడానికి ఎస్టిమేయన్ వేయాలని కోరగా వారు వేసిన రింగ్ బండ్‌ల ఏర్పాటుకు రూ. 1 కోటి 50 లక్షలు అవుతుందని తెలిపారు. అంత డబ్బు వెచ్చించడం కష్టంగా భావించిన విషయాన్ని కలెక్టర్ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. దీనితో ఆమె ప్రభుత్వం నుండి నిధులు రూ. 4 కోట్ల 39 లక్షల నిధుల మంజూరు కోసం శత విధాల ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. గత వర్షాకాలం సెప్టెంబర్ నెలలో రాత్రి కురిసిన అతి భారీ వర్షాలకు వచ్చిన వరదల కారణంగా మారేడు గొండ చెరువు కట్ట 6 చోట్ల గండ్లు పడ్డాయి. మత్తడి సమీపం నుండి మొదట 160 మీటర్లు, రెండవ చోట 120 మీటర్లు, మూడవ చోట 140 మీటర్లు, నాలుగవ చోట 80 మీటర్లు, ఐదవ చోట 80 మీటర్లు, ఆరవ చోట 60 మీటర్ల వెడల్పు తో గండ్లు పడ్డాయి. కట్టకు మూడు చోట్ల అతి లోతైన గండ్లు పడ్డాయి. ఒరిజినల్ కట్ట మరమ్మతు 6 మీ. 80 సెం. మీ ఉండగా, ప్రస్తుతం మూడు గండ్లు ట్యాంక్ బెడ్ కంటే 3 మీటర్లు లోతుగా తెగిపోయింది. ఆ మూడు చోట్ల మొత్తం కట్ట 9.8 మీటర్లు ఎత్తుగా కట్ట పోయాల్సి ఉంటుంది. మారేడు గొండ చెరువు ఆయకట్టులో మొత్తం నిరుపేద రైతుల భూములు ఉన్నాయి. ఈ చెరువు కింద బూర్గుపేట, పట్వారిపల్లె, లక్ష్మీదేవిపేట, పొర్కలపల్లె, ఆనందపురం, నర్సింగాపూర్, రాజేశ్వర్ రావు పల్లె, దుబ్బపల్లి తదితర గ్రామాల రైతులకు 20 గుంటల నుండి 1 ఎకరం వరకు సాగు భూమి ఉంది. మారేడు గొండ చెరువు ఆయకట్టు లోకలైజ్‌డు (రిజిష్టర్డ్) 543 ఎకరాలు, నాన్ లోకలైజ్‌డు (నాన్ రిజిష్టర్) 400 ఎకరాలు రైతులు సాగు చేసుకుంటున్నారు. ప్రస్తుతం నిధుల మంజూరుకు ఫైనాన్స్‌లో ఫైల్ ఉండగా మంత్రి సీతక్క ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జాకు నిధుల మంజూరు విషయంపై మాట్లాడినట్లు తెలిసింది. మంత్రి సీతక్క మరింత చొరవ తీసుకొని వీలైనంత త్వరలో నిధులు మంజూరు చేస్తే నిరుపేద రైతులతో పాటు అన్ని వర్గాల రైతులకు మేలు జరుగుతుంది.








## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో అక్రమంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు

ఏబివిపి ఆందోళనతో స్పందించి అధికారులు

డీఈఓ ఆదేశంతో పాఠశాలలోని రూం సీజ్

చేసిన ములుగు ఎంఈఓ సామల శ్రీనివాస్





**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫాంలు, అధిక ఫీజుల వసూలు చేస్తున్నందున ఏబివిపి జిల్లా కన్వీనర్ మేడుదుల మమన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసిస్తూ ఆందోళన చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ములుగు డీఈఓ జి. పాణిని ఆదేశం మేరకు ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ స్పందించి పాఠశాలను సందర్శించి అక్రమంగా నిలువ ఉంచిన పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంల గదిని సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు అక్రమంగా స్కూల్‌లో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు పెట్టి అమ్మడం చట్ట విరుద్ధమని అన్నారు. కాగా మమన్ మాటాడుతూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోరిక జస్వంత్, శ్రీతన్, అఖిల్, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలో

## విష జ్వరాలను నియంత్రించండి

వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య

ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్ నాయక్

**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావే మందిరంలో జిల్లాలోని వైద్యాధికారులకు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌కి, పారామెడికల్ సిబ్బందికి డా. అప్పయ్య ఆధ్వర్యంలో సమావేశంలో పలు అంశాలపై సమీక్షా నిర్వహించారు. పీహెచ్‌సిలలో, ఉపకేంద్రాలలో మౌళిక వసతులు లభ్యత గురించి, మానవ వనరుల గురించి, ఆరోగ్య సేవలు విస్తృతంగా అందించేందుకు కావాల్సిన సదుపాయాలు గురించి, ప్రజలకు మెరుగైన్ వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది చే తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. రాబోవు వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఏ ఒక్కరు కూడా జిల్లాలో వైద్య సేవలు అందకుండా మృతి చెందారని వార్తలు రాకుండా ప్రజలకు వైద్యాధికారులు, సిబ్బంది నాణ్యమైన వైద్య సేవలు అందజేయాలని తెలిపారు. వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, హెడ్ క్వార్టర్స్ విడిచిపెట్టి వెళ్లకూడదని తెలిపారు. వరద ముంపు ప్రాంతాలలో క్లిష్టతరమైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను దగ్గరలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించాలని కోరారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. పోరిక రవీందర్ మాట్లాడుతూ వైద్య అధికారులు తమ పరిధిలోని గ్రామాలను తరచు సందర్శించాలని, జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు, మలేరియా రోగ నిర్ధారణ పరీక్షలు జరుపాలని, మలేరియా నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స ప్రారంభించాలని, చికిత్స అనంతరం కూడా వారిని వారి కుటుంబ సభ్యులను సందర్శించాలని, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవాలని, అప్పుడే జ్వరాలను మనం నియంత్రించి వాళ్లమవుతామని తెలిపారు. వైద్యాధికారులు ప్రజల యొక్క ఆరోగ్యపరమైన ఇబ్బందులను తెలుసుకొని, వాటిని నిర్ధారణ పరీక్షలు జరిపించి చికిత్సలు అందజేయాలని, గ్రామాలలో నాయకుల సహకారం తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డా. పవన్, డా. శ్రీకాంత్, డా. రణధీర్, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులు, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్స్, డెమో తిరుపతయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## గుత్తికోయ గూడెంలో వైద్య శిబిరం

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపూర్ పీహెచ్‌సి సిహెచ్ఓ సదానందం

**వెంకటాపూర్, జూన్ 24, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామ శివారులోని అడవిలో గల ఊట్ల తోగు ప్రాంతంలో నివాసం ఉంటున్న గుత్తి కోయల గూడెంలో సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 118 మందిని పరీక్షించిగా 29 మందికి రక్త పరీక్షలను నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేయారు. అనంతరం గూడెంలోని బాలింతలు, చిన్నారులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ సదానందం మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సదానందం, ఏఎన్ఎంలు అనురాధ, వజ్రమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, ఆశా కార్యకర్తలు రజిత, కవిత, వినోద, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు సమాన విద్య,వైద్యం కోసం పోరాడుదాం

### డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్
### డిఎస్ఏ నూతన జిల్లా కన్వీనర్‌గా జక్కుల శరత్




**ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :** ములుగు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిఎస్ఏ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అందరికి సమాన ఓటు హక్కు ఏ విధంగా ఉన్నదో అదే విధంగా అందరికీ తారతమ్యాలు లేని ఉచిత విద్యా, వైద్యం, ప్రభుత్వం అందరికీ సమానంగా అందించాలని అన్నారు. విద్యా, వైద్య రంగాలలో కార్పోరేట్, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుదామని విద్యారంగానికి కొఠారి కమీషన్ చెప్పిన విధంగా కేంద్ర, రాష్ట్ర బడ్జెట్ లో 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస మౌలిక సదుపాయాలు, అన్ని రంగాల్లో వెనుకబడిన ములుగుకు అధిక శాతం నిధులు వెచ్చించాలని అన్నారు. ఈ సమావేశంలో ములుగు జిల్లా నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. జిల్లా కన్వీనర్‌గా జక్కుల శరత్, కో కన్వీనర్స్ గా ఇ. భానుప్రతాప్, టి. రాజు కుమార్ లను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మున్నా గణేష్, ఉప్పుల శివ, కమిటీ సభ్యులు యశ్వంత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## రామప్పలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**వెంకటాపూర్, జూన్ 24, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రామప్ప లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం 2006, 2007 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం పాలంపేట గ్రామంలోని హైస్కూల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్ రావు, దుర్గం సూరయ్య, సబ్బాని రవీందర్, నర్మద, శోభారాణి, శారద, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొర్రెల పథకంలో గోల్ మాల్

**సత్తుపల్లికి 78 వేల గొర్రెలు మంజూరు**

**ఒక్క గొర్రె ఉంటే ఒట్టు ....!**

**విజిలెన్స్, ఏసీబి శాఖల ఆరా**



**సత్తుపల్లి, ప్రభాతవార్త:** గొల్ల కురుములు అభివృద్ధి చెందాలనే ధ్యేయంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సత్తుపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున గొర్రెల యూనిట్‌లు మంజూరు చేసింది. అదే స్థాయిలో ఈ పథకం పై అవినీతి పాత్రదారులు తెరలేపారు. ఉమ్మడిఖమ్మం జిల్లాలోనే సత్తుపల్లి నియోజకవర్గానికి 3,503 యూనిట్లు మొదటి దశలో నూటికి నూరు శాతం మంజూరు కాగా, ఒక్కొక్క యూనిట్‌కు 21 గొర్రెల చొప్పున మొత్తం 73,563 గొర్రెలు నియోజకవర్గానికి వచ్చాయి. రెండవ దశలో 246 యూనిట్లకు గాను 5166 గొర్రెలు రాగా, రెండు విడతల్లో 78,729 గొర్రెలు నియోజకవర్గానికి మంజూరైనాయి. ఇంత పెద్ద ఎత్తున జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఈ నియోజకవర్గాని అప్పటి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంజూరు చేయించారు. గొల్ల కురుములు అభివృద్ధి చెందుతారని ఈ పథకాన్ని ఇ క్కడ పెద్ద ఎత్తున అమలు చేస్తే దీనికి భిన్నంగా అవినీతి, అక్రమాలతో ఈ పథకం కింద రూ. 32 కోట్లు మింగేశారని ఈ నిధులు గోల్ మాల్ వెనుక సూత్ర దారులు, పాత్రదారులు,పశువైద్యులే కారణంగా ప్రచారం జరగడం విశేషం. ఇదిలా ఉండగా నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల్లో 78729 గొర్రెలు లబ్ధిదారుల దగ్గర ఉండాల్సి ఉండగా, ఒక్క గొర్రె ఉంటే ఒట్టు. ఈ విషయం పశువైద్యాధికారులు కూడా దృవీకరించడం విశేషం. ఒక్క యూనిట్‌ను రీసైకిలింగ్ పేరుతో వారం వ్యవధిలో ఈ పథకాన్ని సూత్రదారులైన పశువైద్యులే వారి మనుషులను దళారులుగా పెట్టుకొని గొర్రెల స్కామ్‌కు తెరలేపారనే ఆరోపణలు వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా ఈ గొర్రెల పథకం పేరుతో కోట్లాది రూపాయలు స్వాహా చేశారని వార్త దినపత్రికలో కథనాలు వచ్చాయి. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ నియోజవకర్గంలో గొర్రెల పదకం గోల్ మాల్ వ్యవహారంపై పశువైద్యశాఖ జేడిని ఆదేశించడం జరిగింది. నియోజకవర్గంలోని పశువైద్యులకు ఈ పథకంపై జరిగిన అక్రమాలపై ప్రచారాల గురించి పశువైద్య శాఖ జేడీ నారాయణ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఇట్టి నోటీసులకు వారం రోజుల్లో సం బంధిత అధికారులు జవాబు ఇవ్వాలని లేదం టే అట్టి వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుం టామని ఈ నోటీసులో పేర్కొనడం జరిగింది.


**విజిలెన్స్, ఏసీబి శాఖల ఆరా :**

నియోజకవర్గంలో గొర్రెల పథకం పేరుతో కోట్లాది రూపాయలు స్వాహా జరిగినట్లు ప్రచారం జరగడంతో విజిలెన్స్, ఏసీబీ శాఖలు రంగంలోకి దిగి నిగ్గు తేల్చనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఇప్పటికే ఈ పథకం కింద రూ. 700 కోట్లు స్వాహా జరిగినట్లు తేలడంతో ఈడి ఎన్‌ఫోర్స్ మెంట్ రంగంలోకి దిగడం జరిగింది. సత్తుపల్లి నియోజకవర్గంలో కూడా ఈ పథకం కింద జరిగిన నిధుల స్వాహా పై కూడా జిల్లా పశువైద్యశాఖను నివేధికలు అడినట్లు సమాచారం. ఈడి ఎంఫోర్స్‌మెంట్‌తో సహా విజిలెన్స్, ఏసిబి శాఖలు కూడ ఈ పథకానికి సంబంధించిన వివచారల జాబిత నివేదికలు సంబంధిత శాఖ అందజేసినట్లు అధికార వర్గాల పొగడ్త. ఈ క్షణానైనా పై శాఖలకు చెందిన వర్గాలు రంగంలోకి దిగి విచారించనున్నట్లు తెలిసింది. ఈ నిధుల స్వాహా వెనుక పశువైద్యులే కాకుండా కొందరు ప్రముఖులు కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. పై శాఖల సమగ్ర విచారం అనంతరం ఎవరున్నారే అనే భవితవ్యం తేలనుంది.

**మండలాల వారిగా మంజూరైన యూనిట్లు :**

నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోగల 80 గ్రామాల్లో 3503 యూనిట్లు మొదటి దశలో మంజూరైయ్యాయి. మండలాల వారిగా ఏ ఏ గ్రామాల్లో ఈ యూనిట్లు మంజూరైయ్యాయో అధికార లెక్కలు ఈ విధంగా ఉన్నాయి. వేంసూరు మండలంలో మద్దులగూడెంలో 28 యూనిట్లు. దుద్దిపూడి, పల్లెపాడులో 12 యూనిట్లు. కల్లూరుగూడెంలో 106 యూనిట్లు. అమ్మపాలెంలో 10 యూనిట్లు. చౌడవరంలో 36 యూనిట్లు. అడసర్లపాడులో 63 యూని ట్లు. పల్లెవాడలో 71 యూనిట్లు. కందుకూరు 70 యూనిట్లు. కుంచపర్తి 16. పీరేపల్లి 39 యూనిట్లు.వేంసూరు 17 యూనిట్లు. రామన్నపాలెం 51 యూనిట్లు. మర్లపాడులో 152 యూ. లచ్చన్నగూడెంలో 65 యూనిట్లు. కేజీ మల్లేల 28 యూనిట్లు. వెంకటాపురం 36 యూనిట్లు చొప్పున 800 మందికి ఈ మండ లంలో మంజూరైనాయి. పెనుబల్లి మండల లోని 21 గ్రామాల్లో 1241 యూనిట్లు మంజూరైయ్యాయి. పెనుబల్లిలో 48 మందికి, ఉప్పలచెలక 101 మంది, రామచంద్రరావు బంజరలో 99 మందికి, టేకులపల్లిలో 121, భవన పాలెంలో 53, భయ్యన్నగూడెం 29, తుమ్మలపల్లిలో 33, ఎర్ర బంజర 61, గంగ దేవిపాడు 44, గణేష్ పాడు 15, ఉప్పెనగుంట్ల 85, మండాలపాడు 80, లంకపల్లి 117, చింతగూడెం 47, లింగగూడెం 12, పాత కారాయిగూడెం 68, తెలగారం 41, కొత్తకారా యిగూడెం 86, ఏరుగట్ల 42, పార్థసారథిపురం 19, కోండ్రుపాడులో 40 మందికి చొప్పున యూనిట్లు మంజూరైయ్యాని అధికార లెక్కలు చెబుతున్నాయి. కానీ పై మండలాల్లో లబ్ధి దారులకు ఇచ్చిన యూనిట్లు ప్రదేశం వద్ద ఒక్క గొర్రె ఉన్న దాఖలాల్లేవని అధికారులు ధృవీకరించడం విశేషం.మరిన్ని విషయాలు రేపటి సంచికలో ప్రచురించనున్నాం.

## సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి : కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్24 - ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన సమస్యలు, విజ్ఞప్తుల పరిష్కారానికి సత్వర చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల విజ్ఞప్తులు, సమస్యలపై అందించిన దరఖాస్తుల ను కలెక్టర్ స్వీకరించి, వాటి వివరాలను తెలుసు కున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్‌రావు పాల్గొన్నారు.

**ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల్లో కొన్ని :**

- గుండాల మండలం కాచనపల్లికి చెందిన వ్యక్తి వివాదంలో ఉన్న వ్యవసాయ భూమి తనకే చెందుతుందని న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేయగా గుండాల తహసీల్దార్‌కు కలెక్టర్ ఎండార్స్ చేశారు.
- ములకలపల్లి మండలం పొగళ్లపల్లి పరిధి లోని బూర్గుకోయ గుంపులో 17మంది రైతులకు 40యేళ్ల క్రితం ఇచ్చిన పట్టాభూము లు, శాటి లైట్ సర్వేలో అటవీభూములుగా చూపి స్తుందని ఆ భూములకు తిరిగి సర్వే చేపట్టి ఇచ్చిన పట్టా లను ఖరారు చేయాలంటూ ఇచ్చిన దరఖాస్తును ములకలపల్లి తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.
- ఎస్సీ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని వసతిగృహాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగు లను అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి జీతభత్యాలను ఇవ్వాలని కోరుతు కలెక్టర్‌కు ఇచ్చిన దరఖాస్తును సంబందిత అధికారికి ఎండార్స్ చేశారు.
- చంద్రుగొండ గ్రామపంచాయతీలో స్థానిక ప్రజలు బ్యాంకుకు వెళ్లెందుకు దారి లేకుండా ఆక్రమించారని ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు.
- బూర్గంపాడుకు చెందిన ఓ వ్యక్తి తాను కౌలుకు ఇచ్చిన ఇనాంభూమి అన్యాక్రాంత మైందని ఇచ్చిన దరఖాస్తును బూర్గంపాడు తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు.
- జూలూరుపాడుకు చెందిన మహిళా తన భర్తకు తీవ్ర అనారోగ్యం కారణంగా కుటుంబ పోషణకు కష్టంగా ఉందని పాఠశాలలో పనికి అవకాశాన్ని కల్పించాలని చేసుకున్న దరఖాస్తును జిల్లా విద్యాశాఖాధికారికి ఎండార్స్ చేశారు.

## వసతి గృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలి

**ఖమ్మం, జూన్ 24, ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు అర్సిఓలు, వసతి గృహ, గురుకులాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్ నిర్వహణపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత, వసతి, భోజన సదుపాయాల్లో ఎక్కడ లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. లోగడ మిగులు కిరాణా సరుకులు తీసి, తాజా సరుకులు వాడాలన్నారు. మెను ఖచ్చితంగా పాటించాలని, మెను ప్రకారం విద్యార్థులకు భోజనం, కూరలు, పండ్లు, గుడ్లు అందజేయాలన్నారు. నాణ్యత లోపాలను ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు రాండంగా తనిఖీలు చేపడతారని, నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి, సంక్షేమశాఖల ఆర్సీవోలు, వసతి గృహాలు, గురుకులాల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగని ఇసుక దందా



**మొదటి పేజీ తరువాయి**

పరకాల పట్టణంలో ఇసుక దందా వ్యాపారము ఆగడం లేదు.దానికి అడ్డుకట్ట వేసే నాధుడే కరువయ్యాడు.పట్టణంలో కొందరు ఇసుక డంపులను ఏర్పాటు చేసుకొని ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు పగలు రాత్రి అక్రమంగా సరఫరా చేస్తున్నారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.అక్రమంగా ఇసుక రవాణా చేయడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోతున్నాయని అలాగే వ్యవసాయ బోర్లు కూడా పని చేయడం లేదని రైతులంటున్నారు.అక్రమంగా ఇసుక రవాణా జోరుగా సాగుతున్న కూడా కనీసం పోలీస్ యంత్రాంగం, రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులు స్పందించక పోవడం చాలా విడ్డూ రంగా ఉన్నదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు.అధికారుల కళ్ళ ముందే బహి ర్గతంగా అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్న మమ్ములను పట్టుకునే నాధుడే లేదని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటు న్నారు. ఇసుక రవాణా ఒక పెట్టుబడి లేని వ్యాపారంగా కొనసాగు తుందని ప్రజలు అంటున్నారు.ఒకపక్క కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా ఇసుక రవాణా చేసే అలాంటి వారిపై ఉక్కు పాదం మోపుతామని చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని ప్రజలు అంటున్నారు.ఇసుక రవాణా చేసే యజమానులది ఆడింది ఆట పాడింది పాటల కొన సాగు తోందని విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా పోలీస్, మైనింగ్ అధికారులు స్పందించి అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసు కోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మద్యం షాపులపై చర్యలు తీసుకోవాలి

**-ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కోలా మహేష్**

*కాళేశ్వరం, జూన్ 24, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గత ప్రభుత్వం అధికారికంగా మద్యం టెండర్లు నిర్వహించగా కాళేశ్వరంలో రెండు మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతిచ్చింది. మద్యం దుకాణాల టెండర్ దక్కించుకున్న ఇరు షాపుల యజమానులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. రెండు మద్యం దుకాణాల నుండి అక్రమంగా అంతర్ రాష్ట్ర వంతెన మీదుగా మోటార్ సైకిల్, కార్ల ద్వారా మహారాష్ట్రకు మద్యాన్ని పెద్ద ఎత్తున సరఫరా చేస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. మద్యం దుకాణాలలో కొన్ని రకాల బ్రాండ్లు కింగ్ ఫిషర్ బీర్లు, ఐబి, ఒసి క్వాటర్లు అందుబాటులో ఉంచకుండా అట్టి మద్యాన్ని బెల్టుషాపులకు అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో ఇదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు అప్పటి కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎక్సైజ్ సూపరిండెంట్‌లకు ఫిర్యాదు చేసిన



ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఇకనైనా సదరు యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లాకేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో కాళేశ్వరం గ్రామానికి చెందిన కోలా మహేష్ జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మకు ఫిర్యాదు చేయ్యగా కలెక్టర్ జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్‌ను విచారణకు ఆదేశించినట్లు వారు తెలిపారు.

# ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో ముందుండాలి

**-మాజీ మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి**

*పరకాల,జూన్ 24, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడంలో ముందు ఉండాలని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంపద, తెలంగాణ రాష్ట్ర కరెంటు కష్టాలను తీర్చే వరప్రదాయిని సింగరేణిని ముంచే ప్రయత్నం జరుగు తుందన్నారు.ఈ అంశంపై పార్లమెంట్‌లో నిలదీయడానికి బిఆర్ఎస్ పార్టీకి అవకాశం లేదు కాబట్టి కాంగ్రెస్,బిజెపి ఈ ప్రాంత ఓట్లతో గెలిచిన ఎంపీలకు రాజ్యాంగ ప్రకారం పార్లమెంట్‌లో మాట్లాడే అవకాశం దక్కి నందున దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.డబుల్ ఇంజన్ సర్కారని ఒకరు,రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి ఎంపీలుగా మాకే అవకాశం ఇవ్వాలని ఇంకోకరు ఎలక్షన్ల ముందు తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన ఎంపీలకు సింగరేణిని కాపాడే ఒక మంచి అవకాశం దొరికిందన్నారు.మైన్స్ అండ్ మినరల్స్ కార్పోరేషన్ చట్టం 1957ను గత మోడీ ప్రభుత్వం 2017లో సవ రించిన విషయాన్ని కొంతమంది ముందుకు తీసుకు వస్తున్నా రన్నారు. బిఆర్ ఎస్ పార్టీ అధి కారంలో ఉన్నప్పుడు ఏనాడు టెండర్లు పిలువ లేదని గుర్తుంచు కోవా లన్నారు.అధికార పార్టీగా బొగ్గు గనుల వేలాన్ని అడ్డు కోవాలని ప్రయత్నం చేస్తే అధికార పార్టీగా ముందే ఆ సమాచారం తెలిసి ఉంటుందన్నారు. తెలంగాణ బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు సింగరేణి కాపాడే ప్రయత్నం చేయాలని లేకపోతే తెలంగాణకు ఈ ప్రాంత కేంద్ర మంత్రులు,ఎంపీలు ద్రోహం తలపెట్టిన వారవుతారన్నారు.



# మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**-ఎమ్మెల్యే మురళీనాయక్‌కు సిఐటియు వినతి**

*మహబూబాబాద్, జూన్24,ప్రభాతవార్త*

మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు కోరారు. సోమవారం సిఐటియు అనుబంధ తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సేవలను థర్డ్‌పార్టీకి అప్పజెప్పాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. అదేవిధంగా పిఆర్‌సిలో కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని, జీవో 60, 63 ప్రకారం కార్మికులకు కేటగిరిల వారిగా వేతనాలు అమలు చేయా లన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కార్మికుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని



హామి ఇచ్చారు. కాగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారంకై ఈ నెల 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, కాంపల్లి శ్రీనివాస్, కాగితపు శ్రీనివాస్, ముత్యం మహేష్, పుష్పరాజ్, జగన్, శ్రీను, వెంగళరావు, కృష్ణ, శ్రీను, ఆవుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీఎన్‌కె శిక్షణకోసం భవనం కేటాయించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఏడీపీ అశోక్, న్యాక్ కింద కన్స్ట్రక్షన్ రిసోర్సెస్ టెక్నాలజీస్ మెథడాలజీస్‌పై నిరుద్యోగ యువకులకు భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ ఇచ్చేందుకు గాను భవనం కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా ఓ భవనాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు.

## పేరుకే నిషేధం
# జోరుగా గుట్కా అమ్మకాలు

**మొదటి పేజీ తరువాయి**

కొనసాగుతోంది.వ్యాపారం చేస్తున్న వ్యాపారులకు నివారించే వారే కరువయ్యారు.ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 2024మే 24 నుంచి ప్రభుత్వం గుట్కా పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించింది.గుట్కాలు విక్రయించడం చట్టరీత్యా నేరం వీటి వినియోగం ద్వారా గొంతు క్యాన్సర్ బారిన పడటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.అయితే ఈ నిషేధం ఎక్కడా కనిపించడం లేదు.గ్రామీణ ప్రాంతాలలో బహిరంగంగా విక్రయాలు కొనసాగుతున్నాయి.కానీ ఇవీ ఏమి అధికారులకు కనిపించక పోవడం విచారకరం,ప్రభుత్వం గుట్కా నిషేధాన్ని అమలు చేసి బాధ్యతను మూడు శాఖలకు అప్పగించింది.రెవెన్యూ, పోలీస్, ఆహార తనిఖీ అధికారులు,సంయుక్తంగా గుట్కా విక్రయాలను అడ్డుకో వాల్సింది ఉంది కానీ రెవెన్యూ, పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు.దీంతో గుట్కా వ్యాపారులకు ఈ నిషేధం బాగా కలిసొచ్చింది.ఈ నిషేధం మాటున లక్షల్లో లాభాలను ఆర్జిస్తు న్నారు. వీటి ధరలు మూడు నాలుగు గింతలు చేసి విక్రయి స్తున్నారు. ఐదు రూపాయల ధర కలిగిన వరకు గుట్కాను పది లేక పన్నెండు రూపాయలకు విక్రయిస్తున్నారు.10రూపాయాలకు ధర కలిగిన పొగాకు అంబర్ ప్యాకెట్‌ను 15 నుంచి 20రూపాయల వరకు అమ్ము తున్నారు.ఈ గుట్కా వ్యాపారులు అధికారులకు భారీగా మామూళ్ళు ముట్ట చెబుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.దీంతో ఎవరు నోరు మెద పడం లేదు.ప్రభుత్వం నిషేధం ఉన్నా కిరాణా షాప్ దుకాణాలలో ఎవరికి అనుమానం రాకుండా సీక్రెట్ స్థలాల్లో పెట్టి యదేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గుట్కా వ్యాపారంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

# ఆన్‌లైన్ చేసి రైతులకు పట్టా పాసు పుస్తకాలు అందివ్వాలి

**-జిల్లా కలెక్టర్‌ను కోరిన ఎంపిపి పంతకాని సమ్మయ్య**

*కాటారం, జూన్ 24, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని సర్వే నెంబర్ 501, 418,94లలోని రైతుల భూములను ఆన్‌లైన్ చేసి పట్టా పాస్‌పుస్తకాలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మను కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో స్థానిక రైతులతో కలిసి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చినట్లు ఎంపిపి సమ్మయ్య తెలిపారు.

## మెడికల్ కళాశాల పనులను
# పరిశీలించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి**



సిబ్బంది, ఇతర మౌళిక వసతులు, పరికరాలు గురించి అడిగి తెలుసు కున్నారు. అంతేకాకుండా కళాశాల భవన నిర్మాణ, పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. నర్సంపేట మెడికల్ కళాశాలకు 50 సీట్లు ఇదివరకే మంజూరైనాయి. ఎన్ఎంసి ఇన్‌స్పెక్షన్ పూర్తయిన నేపథ్యంలో మెడికల్ కాలేజ్ నిర్వాహణ కోసం త్వరలో అనుమతులు రాగానే తరగతులు ప్రాంభిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ నాయక్ తెలిపారు.

# త్వరలో అర్హులకు డబుల్‌బెడ్‌రూమ్‌లు అందిస్తాం

**-వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

త్వరలో అర్హులకు డబుల్‌బెడ్‌రూమ్‌లు అందిస్తామని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని కూడా కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమీషనర్ అశ్వినితానాజీవాకడే. అదరపు కలెక్టర్ రాధికగుప్తాలతో కలిసి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రెండు పడకల గదులు నిజమైన అర్హులకు కేటాయింపు, వర్షాకాలంలో నగరం వరద ముంపు నివారణకు చర్యలు, పలు పథకాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులైన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్యం, పచ్చధనం భద్రకాళి బండ్‌పై వజ్రోత్సవ్, వన మహోత్సవ్, స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పురోగతి, కూడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల ప్రగతి, భద్రకాళి మాడ వీధుల అభివృద్ధి పనులు, వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణం, ఇన్నర్ రింగ్‌రోడ్డు, వరంగల్ మాస్టర్ ప్లాన్, రోడ్డు భవనాల శాఖ ద్వారా



చేపడుతున్న కాజీపేట ఆర్వోబీ, ఇతర అభివృద్ధి పనుల పురోగతిపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, కూడా పీవో అజిత్‌రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమీషనర్ అనిసూర్ రషీద్, డిప్యూటి కమీషనర్ రవీందర్, సిటీ ప్లానర్ వెంకన్న, ఆర్‌అండ్‌బి ఇంచార్జి ఈఈ సురేష్, బాబు, ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, రెవెన్యూ, మున్సిపల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-మైలారం, గాంధీనగర్‌లో రూ.69లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం**

*గణపురం, జూన్ 24, ప్రభాతవార్త*

నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధే లక్ష్యం అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం మండలంలోని మైలారం, గాంధీనగర్ గ్రామాలలో రూ.69లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండలంలోని గాంధీనగర్ గ్రామంలో రూ.10లక్షలతో ముదిరాజు కమ్యూనిటీ హాల్, మైలారం గ్రామంలో రూ.50లక్షలతో నూతనంగా నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డు, రూ.9లోలతో నిర్మించిన కల్వర్టును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..మండలంలోని అన్నా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామాలలో ఏసమస్యను లేకుండా పరిష్కరించి మండలాలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విభాగం వైస్ ఛైర్మన్ దూడపాక శంకర్, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి చోటేమియా, ఎంపిటీసీ



మోటపోతుల శివశంకర్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్, వాణిస్య సెల్ అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్, యూత్ నాయకులు పోశాల మహేష్, సమీర్, మండల సీనీయర్ నాయకులు నేరేళ్ల రాజు, ఎండి జానీ, మామిడి నరసింహ స్వామి, గంధం ఓధాకర్, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు రామగిరి సంపత్, బొట్ల శ్రీనివాస్, నారాగాని, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

*ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :*



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని, దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయాలని ఆయన సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవెన్యూ శాఖకు సంబంధించినవి 20, ఉద్యోగాలకు సంబంధించినవి 04, బిహెచ్‌కే 02, ఇతర శాఖలకు చెందినది 1, ఇతర శాఖలకు చెందినవి మొత్తం 45 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, సిహెచ్. మహేందర్ జీ, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి లతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల అందరి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, ఎవరు కూడా అధైర్య పడకూడదని, జిల్లా పరిపాలన గ్రామస్థాయి వరకు చేరడంలో పంచాయతీ రాజ్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. మహిళలకు యువతకు జీవనోపాధి కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వరదల నేపథ్యంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు రెండు బోర్ వెల్స్ వచ్చాయని వాటిని వెంటనే పరీక్షించి ట్రయల్ రన్ నిర్వహించాలని, ఆయా మండలాల స్పెషల్ ఆఫీసర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ శ్రీనివాస్ కుమార్, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, ఎస్సీ కార్పోరేషన్ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వ్యవసాయ అధికారి విజయ చంద్ర, సివిల్ సప్లై మేనేజర్ బి. రాంపతి, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిసిఓ సర్దార్ సింగ్, మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, ఎల్‌డిఎం రాజ్ కుమార్, 9 మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలుపాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ కోసం ములుగు జిల్లా గ్రంథాలయం ముందు అభ్యర్థుల నిరసన

*ములుగు, జూన్ 24, ప్రభాతవార్త :*

ప్రమోషన్ ద్వారా ఏర్పడ్డ ఖాళీలను ఈ డీఎస్సీలో కలిపి ఎన్నికల హామీ ఇచ్చిన విధంగా 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని అభ్యర్థులు ములుగు జిల్లా గ్రంథాలయం ముందు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన 5089 పోస్టులను రద్దు చేసి గత ఫిబ్రవరిలో 11.062 పోస్టులకు నోటిఫికేషన్ నీ విడుదల చేశారు. కాగా టీచర్స్ ప్రమోషన్స్ వల్ల ఏర్పడ్డ ఖాళీలను ఈ డీఎస్సీకి జత చేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలని



వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అప్లికేషన్ చివరి తేదీ నుండి డీఎస్సీ పరీక్షలకు కనీసం 45 రోజుల సమయం ఇవ్వాలని అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర డిఎడ్, బిఎడ్ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఇర్ఫాన్, ఉపాధ్యక్షులు కస్తూరి కృష్ణ వంశీ, కార్యవర్గ సభ్యులు కదరి రమేష్, పోరిక అశోక్, తండ రమ్య, ఎండీ. అయేషా, అప్సాన ఎస్.కే అఖిల్, పి. ప్రశాంత్, శ్రీను, శశి పాల్గొన్నారు.




## జులై 10న డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యూకేషన్‌కు ప్రవేశపరీక్షా

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

రెండు సంవత్సరముల డీ.ఈఐ.ఈడీ(డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యూకేషన్), డీ.పీ.ఎస్.ఈ(డిప్లొమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) కోర్సు 2024-26 కొరకు ఆన్‌లైన్లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు కోరబడుచున్నవని దీనికి సంబంధించిన అర్హత పరీక్షలో అభ్యర్థులు 50 శాతం మార్కులు పొంది ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు 45 శాతం మార్కులు పొంది ఉండాలని, 01-09-2024 నాటికి 17 సంవత్సరాలు నిండి ఉండాలి. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 30-06-2024 అని 10-07-2024 తేదిన పరీక్ష నిర్వహించబడునని మిగిలిన వివరాలకు వెబ్‌సైట్ సందర్శించగలరు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 24 ప్రభాతవార్త :*



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని రైతులందరికి రెండులక్షల రూపాయల రుణమాఫీచేస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి యూత్‌కాంగ్రెస్‌నాయకులు, జేఏసీ నాయకులు, కేయూ విద్యార్థి నాయకులు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చిసంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా యూత్‌కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అలువాల కార్తిక్ మాట్లాడుతూ రుణమాఫీ వలన రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులందరికి లబ్ధి చేకూరుతుందని, దీనిపట్ల రైతులందరికి కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్‌పార్టీ అంటే మాట నిలబెట్టుకునే పార్టీ అని రుణమాఫీ చేసినందుకు రైతులంతా సంతోషంగా ఉన్నారని తెలియచేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలియచేశారు. కేయూ విద్యార్థి నాయకులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు గంలో సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సందర్భంగా హరీష్‌రావుని తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాల్సిందిగా డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో డాక్టర్ గజ్జల మల్లేశం, మంద వీరస్వామి, డా.సురాసి కృష్ణ, డా.తీగల ప్రేమ్‌కుమార్, కుమా రస్వామి, బీమ వినయ్‌కుమార్, కూతటి సేవాగ్, పి.అరుణ్‌రెడ్డి, కందుల శ్రీకాంత్, సురేందర్, వంశీ, శ్యాంకుమార్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## నూతన అధ్యక్షుడిగా నంద రమేష్

*పోచమ్మ మైదాన్, జూన్ 24, ప్రభాతవార్త*




గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధి లోని 16వ డివిజన్ కీర్తి నగర్‌లో ప్రముఖ ప్రసిద్ధి గాంచిన అభయాంజనేయం స్వామి దేవాలయంలో కమిటీ ఏర్పాటు చేయగా ఆ కమిటీకి నూతన అధ్య క్షుడిగా నంద రమేష్ ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా కీర్తి నగర్‌లో అభయాంజనేయ స్వామి దేవాలయం నూతన కార్యవర్గ సమావేశం నిర్వ హించగా కాలనీ పెద్దల సమక్షంలో నూతన అధ్యక్షుడిగా నంద రమేష్‌ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ యాంజనే స్వామి ఆశీస్సులతో, అందరి సహకారంతో దేవాలయాన్ని మరిం తగా అభివృద్ధి చేస్తానని, తనపై నమ్మకంతో ఇంత గొప్ప బాధ్యతను అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు రమేష్‌ను పలువురు స్థానిక పెద్దలు, సభ్యులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# జనగామ కలెక్టరేట్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం..!

**- ఆత్మహత్యాయత్నంతో ఉలిక్కిపడ్డ ప్రాంగణం..!!**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తాము బతికున్నా చనిపోయారని తమ భూమిని పాలోళ్లు ఇతరులకు పట్టా చేశారని, తమ భూమి తమకు ఇప్పించాలని జనగామ జిల్లాకేంద్రానికి సమీపాన గల వసరమడ్ల గ్రామానికిచెందిన నిమ్మల నర్సింగరావు






అనేయువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో నెలకొంది. సంఘటనకు సంబంధించిన బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ మండలం వసరమడ్ల గ్రామానికి చెందిన నిమ్మల నర్సింగరావు, లక్ష్మయ్య లకు జనగామ మండలంలో వంశపారంపర్యంగా నర్సింగరావుకు 7.29గుంటలు, లక్ష్మయ్యకు 7.20గుంటలు భూమి ఉందన్నారు. బతుకుదెరువుకోసం నర్సింగరావు ములుగు జిల్లాలో పనిచేస్తు అక్కడే ఉంటుండగా, లక్ష్మయ్య లింగాలఘణపురం మండలం సిరిపురం గ్రామానికి ఇల్లరికం వెళ్లాడని, వీరిద్దరికి చెందిన భూమిని వీరి పాలోళ్లు అయిన నిమ్మల యాదగిరి, నిమ్మల నర్సయ్య, నిమ్మల ఎల్లయ్య, నిమ్మల పాండు 2009లో కొంత భూమిని, 2016-17లో మిగిలిన భూమిని అక్రమంగా తాము బతికి ఉన్నప్పటికీ చనిపోయారంటూ తమ భూమిని ఇతరులకు పట్టా చేశారని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. కాగా, ఈవిషయమై గతంలోకూడా పలుమార్లు తహసీల్దార్‌కు, కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లినా ఎవరూ పట్టించుకోలేదని ఆరోపించారు. అదేవిషయమై సోమవారం జనగామ కలెక్టర్ ప్రజావాణిలో దరఖాస్తు ఇవ్వగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లేనందున భూ సమస్య పరిష్కారం కావడం లేదని, తమ పిటీషన్ తీసుకోలేదన్నారు. దీంతో బాధితుడు నర్సింగరావు జనగామ కలెక్టరేట్‌పైన బ్యానర్ కట్టి పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా వెంటనే స్పందించిన పోలీసులు పైకిఎక్కి నర్సింగరావును పట్టుకుని కిందికి దించి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.



**-గతంలోనూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నర్సింగరావు..:**

తమ భూమివిషయంలో గతంలో 2021, డిసెంబరు 20వ తేదీన జనగామ పాత కలెక్టరేట్ ముందు డీజిల్ ఒంటిపై పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అదేవిధంగా 2022, సెప్టెంబరు 19వ తేదీన జనగామ నూతన కలెక్టరేట్‌ముందు కూడా డీజిల్ ఒంటిపై పోసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేశాడు.

**- నర్సింగరావుపై చట్టపరమైన చర్యలకు పరిశీలన..:**

సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం భవన సముదాయంపైకి ఎక్కి ఆత్మహత్యాయత్నం చేసిన నిమ్మల నర్సింగరావు విషయమై చట్టపరమైన చర్యలకు పరిశీలిస్తున్నట్లు కలెక్టరేట్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిమ్మల నర్సింగరావు తన పూర్వీకుల ఆస్తి వసరమడ్ల గ్రామశివారు 159,160,156,231/డి, 248, 268, 280లో తమ ముత్తాత అయిన కీ.శే.నిమ్మల మైసయ్య యిస్సాకు గల విస్తీర్ణం 8ఎకరాల 16గుంటల భూమి విషయమై గతంలో ఆర్జీ సమర్పించుచు ఈ భూమిలో నిమ్మల ఎల్లయ్య, నిమ్మల పాండు విస్తీర్ణం 3ఎకరాల 20గుంటలు 2017లో అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకం పొందారని ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. కానీ పూర్వీకుల భూమివిషయంలో నిమ్మల పాండు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు జనగామలో ఓ.ఎస్ నెం.91 ఆఫ్ 2021ద్వారా నిమ్మల నర్సింగరావు ఇతరులులపై దావా వేయగా నిమ్మల పాండు కు ఇంజంక్షన్ ఉత్తర్వు మంజూరు చేయబడిందని, ప్రస్తుతం ఈ వివాదం సివిల్‌కోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్నందున ఇటీ పట్టా భూమి పూర్వీకుల ఆస్తికి సంబంధించిన విషయం అయినందున వివాద పరిష్కారం రెవన్యూశాఖ పరిధిలో లేదని, సివిల్‌కోర్టు ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని లేదా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా దావా వేసుకోవాలని 2021లోనే నిమ్మల లక్ష్మయ్య, నిమ్మల నర్సింగరావులకు తెలిపినా పదేపదే ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పిస్తు పలుమార్లు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారన్నారు. ఈవిషయమై సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నం చేసినందుకు నిమ్మల నర్సింగరావుపై చట్టపరమైన చర్యలు తీసుకునే విషయమై పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

జనగామ టౌన్, జూన్ 24 ప్రభాతవార్త :



అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న ప్రైవేటు స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి అన్నారు. ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ జనగామ జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలలు అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్మడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని. పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గతంలో జనగామ డీఈవోకు పలుమార్లు వినిపత్రం ఇచ్చినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొన్నిపాఠశాలలు ఫిట్నెస్ లేకుండా స్కూల్ బస్సులను నడిపిస్తున్నారన్నారు. పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని స్కూల్ బస్సులను ఆర్‌టీఓ తనిఖీలు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. అధిక ఫీజులు వసూలుచేస్తూ పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాలలపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. ఈసమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని, లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి, రాష్ట్ర ఇన్‌చార్జిని కలిసిన ఎంపీ కావ్య ఎమ్మెల్యే శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :




కాంగ్రెస్‌పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఢిల్లీలోని సీఎం నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వరంగల్ ఎంపీగా అఖండ విజయం సాధించి మొదటిసారి పార్లమెంట్ సమావేశాలకు హాజరవుతూ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేయనున్న కావ్య కు సీఎం రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి శుభాకాంక్షలు తెలియచేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

రఘునాథపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :

మండలకేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ గందె ప్రదీప్ గత కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈవిషయం తెలుసుకున్న రఘునాథపల్లి మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రూ.5వేలు ఆర్థికసాయం చేసి అండగా నిలిచారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ముప్పిడి సాంబ, జిల్లా ఉపాధ్యక్షులు కొన్న సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గంధ్ర నవీన్, జిల్లా ఆర్గనైజర్ రాసమల్ల మల్లేశ్, కన్వీనర్ కొయ్యదరాజు, పిట్టల మహేష్, సతీష్, ముసిపట్ల ధనుష్ తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు అవగాహన

చిల్పూర్, జూన్ 24 ప్రభాతవార్త :



చిల్పూరు మండలంలోని రాజవరం గ్రామ శివారులో ఉన్న కేజీబీవీ 6నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉన్న పిల్లలకు పీహెచ్ డాక్టర్స్ సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మల్కాపూర్ పీహెచ్‌సీని సందర్శించి గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఏఎన్ఎంను ఆదేశించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కుషాలి, సూపర్‌వైజర్ మంజుల, రాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటుషాక్‌తో దుక్కిటెద్దు మృతి

పాలకుర్తి, జూన్ 24 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం విస్నూర్ గ్రామంలో 11కేవి వైర్ తెగిపడడంతో రైతు పోలాస అనిల్‌కు చెందిన రూ.60వేల విలువగల దుక్కిటెద్దు మృతిచెందింది. వెంటనే ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని కుటుంబ సభ్యులు ఆవేదనతో వ్యక్తంచేశారు.

## ప్రధానోపాధ్యాయుడిని అడ్డుకున్న గ్రామస్తులు

రఘునాథపల్లి, జూన్ 24 ప్రభాతవార్త :

మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న నరసింహులును విధులకు హాజరు కాకుండా గ్రామస్తులు అడ్డుకున్నారు. సైకో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు, విద్యార్థులపట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు మతిస్థిమితం సరిగా లేని వ్యక్తిగా వ్యవహరిస్తు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు స్థానికుల దృష్టికి రావడంతో సైకో ప్రధానోపాధ్యాయుడు వద్దే వద్దు.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ముద్దు అంటూ పెద్దఎత్తున నినాదాలుచేస్తూ స్కూల్ గేట్ ముందు ఆందోళన చేపట్టి ప్రధానోపాధ్యాయుడిని అడ్డుకున్నారు. ఈసందర్భంగా గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించగా ప్రధానోపాధ్యాయుడు వ్యవహరిస్తున్న తీరు విధులకు భంగం కలిగించడంతోపాటు మతిస్థిమితం లేని వ్యక్తిగా ప్రవర్తిస్తున్నాడని ఉపాధ్యాయులు తెలిపినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో జనగామ ధర్మకంచలోని ప్రభుత్వ పాఠశాలలో ఇదే తీరుగా వ్యవహరించినట్లు గ్రామస్తులకు తెలిసినట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గి పాఠశాలలు మూతపడే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి హెచ్ఎంను వేరే పాఠశాలకు బదిలీచేసి కొత్త హెచ్ఎంను పాఠశాలకు పంపించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపోంలో సైకో ప్రధానోపాధ్యాయుడిని విధులకు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. మాజీ సర్పంచ్‌లు బండి యాదగిరి, వల్లాల అశోక్, తాళ్లపల్లి చంద్రయ్య, బొల్లపల్లి మధుసూదన్, సుల్తాన్ నరసింహారెడ్డి, నాయకులు తాటికొండ వెంకటేష్, మేకల మురళి, బందకు మారస్వామి, కన్నారపు రాములు, మేకల అజయ్, బొల్లపల్లి వెంకటస్వామి, యూత్‌నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రవణ్ శాస్త్రికి ఇంటర్నేషనల్ ఆస్ట్రోఎక్సలెన్స్ అవార్డు ప్రధానం

**-వేద జ్యోతిషంలో పరిశీలనకు దక్కిన గుర్తింపు**

నెక్కొండ, జూన్ 24, ప్రభాతవార్త

వరంగల్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు,వేద జ్యోతిష పరిశీలకులు బూర్గుపల్లి శ్రవణ్ కుమార్(శ్రవణ్ శాస్త్రీ)కి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రోలజీ ఫెడరేషన్ ఐవిఎఫ్ఎ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డులు ప్రధానం చేశారు.ఈ నెల 23వ న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందిన సంగతి విదితమే. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రోలజీ ఫెడరేషన్ యుఎస్,ఇండియా చార్టర్ల సంయుక్తంగా న్యూఢిల్లీలోని ప్రఖ్యాత ఇంటర్నేషనల్ హోటల్ రాడిసన్ బ్లూలో నిర్వహించిన ఈ సదస్సుకు జమ్ములోని వైష్ణో దేవి సంస్థాన్ వ్యవస్థాపకులు పూనమ్ మాతాజీ ముఖ్య అతిథులుగా,ధరం గురు ఇంటర్నేషనల్ బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ హెచ్ఎస్ రావత్, హీరో మోటార్స్ గ్రూప్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ముంజాల్, మాజీ రక్షణ న్యాయమంత్రిత్వ శాఖాధిపతి వైకే గుప్తతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు.వేద జ్యోతిష,



వాస్తు, ఆధ్యాత్మిక రంగాలలో పరిశోధనలు చేసి లబ్ది ప్రతిష్టులైన ప్రముఖులను సత్కరించగా అదే వేదికపై వేద జ్యోతిషంలో రెండు దశాబ్దాలుగా సేవలందిస్తున్న శ్రావణ్ శాస్త్రికి అవకాశం ఇచ్చి ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెంట్ అవార్డుతో సత్కరించారు. హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం నుండి ఎంఏ జ్యోతిషంలో స్నాతకోత్తర డిగ్రీ అందుకున్న శ్రవణ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూనే వేద జ్యోతిషంపై అభిరుచితో ప్రొఫెషనల్ ఆస్ట్రోలజర్‌గా సేవలందిస్తున్నారు.హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006-08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ్ శాస్త్రి అప్పటి నుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్‌గా సేవలందిస్తున్నారు.వివాహ సమయం-జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించడంతో పాటు వ్యక్తిగత సమస్యలు-జ్యోతిష్య పరిష్కరాలు అనే అంశంపై పరిశీలన సాగిస్తున్నారు.నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న శ్రవణ్ సోమవారం స్థానిక పాత్రికేయులతో మాట్లాడుతూ ఢిల్లీ వేద జ్యోతిష సమ్మేళనంలో తనకు అభించిన గుర్తింపు ఎంతో సంతోషాన్ని ఇచ్చింద,తనపై బాధ్యత మరింత పెంచిందని అన్నారు.వ్యాపార దృక్పధంతో కాకుండా వేద జ్యోతిష శాస్త్రం సేవలు సామాన్య జనబహుళ్యంలో మేలుచేకూర్చే విధంగా పని చేయాలని.ప్రాచీన కాలం నుండి వేద జ్యోతిష్యంపై పలు పరిశోధనలు సాగుతున్నాయని,2050 నాటికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కి దీటుగా వేద జ్యోతిష తన ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు.ఢిల్లీ వేదికలో పాల్గొనేలా తనకు అవకాశం కల్పించిన ఇంటర్నేషనల్ వేదిక ఆస్ట్రోలజీ ఫెడరేషన్ డైరెక్టర్లు డాక్టర్ మనీష్ శర్మ, దివ్య పిళ్లై,అల్కా శర్మలకు, వేద జ్యోతిషములో సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహిస్తున్న గురువులకు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలు అందించాలి

నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త



బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలు అందించాలని ఏఐకేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం అన్నారు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని అష్ట కష్టాల కోర్చి రైతాంగం పంట పండిస్తే ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులు తెచ్చిన పెట్టుబడి అధిక వడ్డీకి సరిపోవడంలేదని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్(ఏఐకేఎఫ్) జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఎంసిపిఐ(యు) నర్సంపేట మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు.పంట వేసిన ప్రతి రైతుకు పంట రుణం అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నర్సంపేట తాసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు.అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తాసీల్దార్‌కి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులందరికీ పంట రుణాలు మాఫీ చేసి కొత్తగా రుణాలు ఇస్తామని ప్రకటించిందని,కానీ ఆచరణలో అది ఇప్పటివరకు ఎక్కడ బ్యాంకులో పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు.పంట వేసిన ప్రతి రైతుకు,కౌలు రైతులతో సమా ఎస్‌బిసి స్టేట్ లెవెల్స్ బ్యాంకర్స్ కమిటీ ఆదేశాల ప్రకారం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతాంగాన్ని సమీకరించి దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు అనుమాల రమేష్, ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్,గుర్రం రవి, అచ్చానాయక్, కందికొండ నరసింహ స్వామి, ముర్రి శ్రీనివాస్, కలకోట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టండి

నర్సంపేట, జూన్ 24, ప్రభాతవార్త



పెవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలోని ప్రైవేట్ పాఠశాలలు ఇష్టాను రాజ్యంగా ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కుతూ యదేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు,టైలు బెల్టులు షూలు అధిక ధరలకు విక్రయిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు.మీ జీవోలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ వారికి అనుకూలంగా ఉన్నటువంటి బట్టల షాపులలో యూనిఫామ్ అముతున్నారన్నారు. ముఖ్యమంత్రి విద్య వ్యవస్థపై స్పష్టమైన జీవోను తీశారు.ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాలు అమ్మిన నోటు బుక్కులు అమ్మిన కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.చర్యలు కనపడటం లేదు యజయాన్యం ఇష్టాను రాజ్యంగా వ్యవహరిస్తున్నది పేద విద్యార్థులు ఎస్టీ ఎస్సీ బీసీ మైనారిటీ విద్యార్థిని విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలో చదువుకోవాలంటే ఫీజులు కట్టలేని పరిస్థితి ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రుల నడ్డి విడగొడుతున్నారు లబోదిబోమంటున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులు నాణ్యమైన విద్యానందిస్తామన్నారు.అందుకే ప్రజలు నమ్మి ఓటేశారు మీరు విద్యాశాఖ మంత్రి ఉన్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో ఎస్సీ ఎస్టీ విద్యార్థిని విద్యార్థులకు 25శాతం ప్రతి పాఠశాలలో ఉచితంగా విద్యనందిచాలన్నారు.ఈ సమావేశంలో కూలీ నాయక్, వాలియ నాయక్, రాజు నాయక్, వీరన్న నాయక్, రామ్ధన్ నాయక్, భాస్కర్ నాయక్, లాలు నాయక్, రామచంద్ర నాయక్ పాల్గొన్నారు.

## మొసలి దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ఖానాపురం, జూన్ 24, ప్రభాతవార్త



చాపల వేటకు వెళ్లిన వ్యక్తిపై మొసలి దాడి చేసిన సంఘటన పాఖాల సరస్సులో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన చంద్రమొగిళి ఆదివారం రాత్రి చాపలవేటకు వెళ్లగా మొసలి దాడి చేసిందని అన్నారు. గాయపడ్డ వ్యక్తిని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరళించి చికిత్స అందిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బ్యాంకుల ద్వారా రైతులకు పంట రుణాలు అందించాలి

చెన్నారావుపేట, జూన్ 24, ప్రభాతవార్త



ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులు ఆరు కాలం కష్టించి అష్టకష్టాలకు రైతాంగం పంట పండిస్తే ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద తెచ్చిన పెట్టుబడి అధిక వడ్డీకి సరిపోవడం లేదని ఆల్‌ఇండియా కిసాన్ ఫెడరేషన్(ఏఐకేఎఫ్) ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. పంట వేసి ప్రతి రైతుకు పంట రుణం అందించాలని డిమాండ్ చేస్తూ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులందరికి పంట రుణాలు మాఫీ చేసి కొత్తగా రుణాలు ఇస్తామని ప్రకటించిందని కానీ ఆచరణలో అది ఇప్పటి వరకు ఎక్కడ బ్యాంకులో పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. పంట వేసిన ప్రతి రైతుకు కౌలు రైతులతో సహా ఎస్ఎల్‌బిసి స్టేట్ లెవల్స్ బ్యాంకర్స్ కమిటీ ఆదేశాల ప్రకారం, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు అందిచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, సాంబయ్య, అచ్చానాయక్, గోరెమియా తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట,జూన్ 24, ప్రభాతవార్త



నర్సంపేట జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలను సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాతో కలిసి ఎన్ఎంసి (నేషనల్ మెడికల్ కౌన్సిల్) ప్రతినిదులు మెడికల్ కళాశాల పరిశీలన నిర్వహించారు. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం ఉండాల్సిన వాటిపై ఆరా తీశారు. కళాశాల నిర్వాహణ, ఆసుపత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌళిక వసతులు, పరికరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా కళాశాల భవన నిర్మాణ, పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. నర్సంపేట మెడికల్ కళాశాలకు 50 సీట్లు ఇదివరకే మంజూరైనాయి. ఎన్ఎంసి ఇన్‌స్పెక్షన్ పూర్తయిన నేపథ్యంలో మెడికల్ కాలేజి నిర్వాహణ కోసం త్వరలో అనుమతులు రాగానే తరగతులు ప్రాంభిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ కిషన్ నాయక్ తెలిపారు.

## వాస్తు జ్యోతిష పండిట్ డాక్టర్ కృష్ణమూర్తికి ఆస్ట్రోఎక్సలెన్స్ అవార్డు

నర్సంపేట, జూన్ 24, ప్రధానవార్త



ప్రముఖ వాస్తు జ్యోతిష పండితులు, వాస్తు సిద్ధాంతి డాక్టర్ కారంపూడి కృష్ణమూర్తికి ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రోలజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేశారు.మూడు దశాబ్దాలుగా వాస్తు జ్యోతిష రంగంలో వారసత్వంగా సంక్రమించిన వాస్తు జ్యోతిష విద్యను తమదైన శైలిలో జనబాహుల్యానికి చేరువచేసి ఆయా రంగాలలో అందించిన విశిష్ట సేవలను గుర్తించిన అంతర్జాతీయ సంస్థ ఢిల్లీలో ఆదివారం ఈ అవార్డును ప్రధానం చేసింది.నర్సంపేట ప్రాంతంలో వందలాది బొడ్రాయి ఆలయ ప్రతిష్టలు,వేలాది గృహాలకు ఇంటి ప్లాన్స్ వాస్తు రీత్యా అందించడమే కాకుండా వివిధ రకాల సమస్యలతో సంప్రదించిన వారికి జ్యోతిష పరిహారాలను సూచిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న సంగతి తెలిసిందే.నర్సంపేట ప్రాంతంలో కృష్ణమూర్తి అందిస్తున్న సేవలను న్యూఢిల్లీలో ఉన్న అంతర్జాతీయ వేదిక రాష్ట్రాలజీ ఫెడరేషన్ గుర్తించడం ఈ ప్రాంత వాసులకు దక్కిన గౌరవంగా భావించడచ్చు.వారి సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ వేదికన ఆస్ట్రాలజీ ఫెడరేషన్‌లో తనకు లైఫ్ టైం మెంబర్షిప్ అందించడం గర్వకారణంగా ఉందని కృష్ణమూర్తి సంతోషం పంచుకున్నారు.గతంలో వాస్తు పండిట్, వాస్తు విశారద, విశ్వ వాస్తు అవార్డులను అందుకున్నానని,జాతీయ స్థాయిలో తనకు అవార్డు రావడంతో తనపై ఎంతో బాధ్యతను పెంచిందని అన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

# నగరంపల్లి భూనిర్వాసిత రైతులను అవమానించిన సింగరేణి జిఎం

**-భూసమస్యలపై వెళ్లిన రైతుల పట్ల జిఎం దురుసు ప్రవర్తన**

**-బయటికి వెళ్లకపోతే సెక్యూరిటీ వాళ్లతో గెంటిస్తా**

**-పనులను అడ్డుకుంటే జైలుకు పంపిస్తాం**

*గణపురం, జూన్ 24, ప్రభాతవార్త*

భూసమస్యలపై సింగరేణి సిఎం కార్యాలయానికి వెళ్లిన నగరంపల్లి భూనిర్వాసిత రైతులను జిఎం ఇష్టం వచ్చినట్లు దుర్భాషాలాడాడని నగరంపల్లి రైతులు తెలిపారు. వివరాల్లోకి వెళితే..నగరంపల్లి శివరాలోని ఓసీ త్రీ పరిధిలో ఉన్న 318/26,3,4,6 సర్వే నెంబర్‌లోని 6ఎకరాల భూమికి సంబంధించిన పరిహారం విషయమై గత రెండు సంవత్సరాలకు పైగా రైతులు గొర్రె రవి, గొర్రె బాలరాజు, వంగ పోచయ్య, మొర్రి



నాగరాజు, బండారి నాగరాజు, కొండం బక్కయ్య, అంబుల రవి, మాదాడి రాజేందర్ రెడ్డిలు రెవెన్యూ, సింగరేణి అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. బాధిత రైతులు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును కలిసి పరిస్థితి వివరించారు. ఈవిషయమై స్పందించిన భూపాలపల్లి ఎమ్మెల్యే వెంటనే సింగరేణి జిఎంకు ఫోన్ చేసి పరిహారం అందని రైతులు మిమ్ముల్ని కలుస్తారని, వారికి న్యాయం చేయాలని ఫోన్‌లో చెప్పడంతో సంబంధిత రైతులు సింగరేణి జిఎం కార్యాలయానికి వెళ్లారు. జిఎం కార్యాలయానికి వెళ్లిన వెంటనే జిఎం తీవ్రంగా స్పందిస్తూ వారిని దుర్భాషాలాడుతూ మీరు ఎక్కువ చేస్తే జైలుకు పంపిస్తానని, ఇప్పటికే మీపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, భూములకు సంబంధించిన విషయం మమ్మల్ని అడగొద్దని రెవెన్యూ వాళ్ల వద్దకు వెళ్లమని హెచ్చరించారు. ఇంకా ఎక్కువ ఆమట్లాడితే సెక్యూరిటీ వాళ్లతో బయటకు గెంటిస్తానని తీవ్ర పదజాలాలతో రైతులపై విరుచుకుపడ్డారు. కనీసం రైతుల సమస్యను కూడా వినకుండా ఎమ్మెల్యే చెప్పినప్పటికీని రైతులనుత తీవ్రంగా అవమానించాడు. జిఎం బెదిరించడంతో రైతులు బయటకు వచ్చి వారి బాధను వెళ్లబోసుకుంటూ తాము రెండేండ్లకు పైగా అధికారుల చుట్టూ తిరుగుతున్న తమ సమస్యను పట్టించుకోవడం లేదని, అవసరమైతే కోర్టుకు వెళ్తామని సింగరేణి జిఎంపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ ప్రాణాలు పోయిన పర్వాలేదని , తమ పొలాల్లో పనులను అడ్డుకుంటామని ఎవరు వస్తారో చూస్తామని రైతులు సింగరేణి అధికారులను హెచ్చరించారు.

# భర్త వేధింపుల వల్లే పంచాయతీ కార్యదర్శి శ్రావణి ఆత్మహత్య

**-ఐపిసీ 306సెక్షన్‌పై కేసు నమోదు**

**-నిందితుడిని రిమాండ్‌కు తరలింపు**

*గణపురం, జూన్ 24, ప్రభాతవార్త*

మండలంలోని కర్కపల్లి పంచాయతీ కార్యదర్శి శ్రావణి మృతికి భర్తే కారణమని పోలీసుల విచారణలో బయటపడడంతో భర్త నరేష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గణపురం ఎస్సై మచ్చ సాంభమూర్తి సోమవారం తెలిపారు. శ్రావణి గత రెండు నెలల క్రితం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విధితమే. తండ్రి ఫిర్యాదు మేరకు పిల్లల పోషణ, ఉద్యోగ ఒత్తిడికి గురైందని పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం శ్రావణి తండ్రి తన అల్లు నరేష్‌పై అనుమానంతో పోలీసులకు మరో ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపిన పోలీసులు శ్రావణి భర్త నరేష్ వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసుల విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. శ్రావణి ఆత్మహత్యకు కారణమైన నరేష్‌పై పోలీసులు ఐపిసీ 306సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు గణపురం ఎస్సై మచ్చ సాంభమూర్తి తెలిపారు.

# ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్**

**-సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం**

*గణపురం, జూన్ 24, ప్రభాతవార్త*



ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ అన్నారు. రైతుపంట రుణమాఫీపై మంత్రి మండలి ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల మేనిఫేస్టోలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, గత ప్రభుత్వం హయంలో విడతల వారీగా కాకుండా ఏకకాలంలో రుణమాఫీ హర్షించే విషయం అని గతంలో కూడా రైతులకు రూ.లక్ష రూపాయల రుణమాఫీని ఒకేసారి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విభాగం వైస్ ఛైర్మన్ దూడపాక శంకర్, కో-ఆప్షన్ సభ్యుడు ఎండి చోటేమియా, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ కన్నెబోయిన కుమార్, వాణిజ్య సెల్ అధ్యక్షులు కటుకూరి శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఒరుగంటి కృష్ణ, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ జోడు ప్రదీప్ ముదిరాజ్, యూత్ నాయకులు పోశాల మహేష్, సమీర్, మండల సీనియర్ నాయకులు నేరెళ్ల రాజు, ఎండి జానీ మామిడి నరసింహస్వామి, గంధం ఓధాకర్, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు రామగిరి సంపత్, బొట్ల శ్రీనివాస్, నారాగాని శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూనిక్ యూత్ చేయూత

*తరిగొప్పుల, జూన్ 24 ప్రభాతవార్త :*



తరిగొప్పుల మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో ఇటీవల చింతల గాలవ్వ అనారోగ్యంతో మరణించింది. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి యూనిక్ యూత్ అసోసియేషన్ తరపున 25కిలోల బియ్యం, ఐదుకిలోల వంటనూనె ను సోమవారం అందచేశారు. ఈకార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు మంచినీళ్ల రాకేష్, ఉపాధ్యక్షుడు మిండ్లపురం కర్ణాకర్, సభ్యులు బండ మధు,తాటి రజనీకాంత్, పురమని రాజు, కుమ్మరి రవికుమార్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయపు సమావేశ హాలులో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుండి కూడా జిల్లాకు సంబంధించినటువంటి దరఖాస్తులు రావడం జరుగుతుందని, అట్టి దరఖాస్తులు వారం రోజుల్లో పరిష్కరించి ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారివారి కార్యాలయాల పరిధిలో ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారునికి సమస్య పరిష్కార స్వభావంపై లిఖిత పూర్వకంగా సమాచారం అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని, అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించాలని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి నుండి జిల్లాకు 135ఫిర్యాదులు సిఫారసు చేశారని, రానున్న వారంలో పరిష్కరించాలని, పెండింగ్ ఉంచొద్దని అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై విచారణ చేపట్టి వెంటనే చర్యలు చేపట్టాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై విచారణ జరిపి వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివాస్ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యలపై 15మంది బాధితుల నుండి ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా ఎస్పీ ప్రజాదివాస్‌లో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ..పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని, పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించాలన్నారు. అలాగే చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన వైద్య ఉద్యోగులు

*రేగొండ, జూన్ 24, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను సోమవారం వైద్య, ఆరోగ్య ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రజా ఆరోగ్య, వైద్య ఉద్యోగ ఐఎన్‌టియుసి యూనియన్ జిల్లా అధ్యక్షులు అరిషం స్వామి ఆధ్వర్యంలో నూతన కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వైద్య ఉద్యోగులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవీందర్, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బుచ్చిబాబు, యూనియన్ సభ్యులు వసంత, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎంపిటీసీ

*చిట్యాల, జూన్ 24, ప్రభాతవార్త*

ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ శర్మను చిట్యాల ఎంపిటీసీ కటుకూరి పద్మ, ఆమె భర్త తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు, తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి కటుకూరి నరేందర్‌లు కలిశారు. కలెక్టర్ రాహుల్ శర్మకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# దొంగతనం కేసును 24గంటల్లోపే చేదించిన పోలీసులు

-చాకచక్యంగా నిందితున్ని పట్టుకున్న పోలీసులు

-దొంగతనం చెయాలంటే దొంగల గుండెల్లో గుబులు

-టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పేరు వింటేనే దొంగలకు ముచ్చెమటలు

-పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పి



మహబూబాబాద్,జూన్24,ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలో ఈ నెల 22న రాత్రి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రున్వాల్ బన్సిలాల్‌కు చెందిన అయ్యప్ప గోల్డ్‌షాపులో గుర్తుతెలియని దొంగలు షాపు పైకప్పు పెంకును పగులగొట్టి షాపులో ఉన్న వెండి వస్తువులను దొంగలించుకపోయిన విషయం పాఠకులకు విదితమే. బన్సిలాల్ 23న స్టేషన్‌లో పిర్యాదు ఇవ్వగా వెంటనే రంగంలోకి దిగిన పోలీస్ బృందం టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు చెపట్టారు. రైల్వే స్టేషన్‌లో దొంగలించిన వస్తువులను వరంగల్‌లో విక్రయించేందుకు రైలు కోసం వేచి ఉండి అనుమానంగా తిరుగుతుండగా ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసుల సహకారంతో నిందితుడైన చత్రి విజయ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అతని వద్ద ఉన్న వెండి ఆభరణాలు అయ్యప్ప గోల్డ్‌షాపులో దొంగలించినట్లు సిఐ తెలిపారు. అతని వద్ద ఉన్న షాపులో దొంగలించిన వెండి వస్తువులను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో దొంగతనాలు చేయాలంటే టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్ గుర్తుకు రావాల్సిందేనని పలు వురు చర్చించుకుంటున్నారు. సిఐ పెరు వింటేనే దొంగలకు ముచ్చెమటలు పడుతాయని పలువురు అంటున్నారు. ఇలాంటి అధికారి ఉంటే ఇంట్లో ప్రశాంతంగా నిద్రపోవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. 24గంటల్లోనే దొంగతనం కేసు చేదించడంపై జిల్లాఅంతటా పోలీస్ వ్యవస్థపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. దొంగతనం కేసులో నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్, ఎస్సై బి.విజయ్‌కుమార్, కానిస్టేబుల్ సురేందర్, పోలీస్ సిబ్బందిని, ఆర్‌పిఎఫ్ సిఐ, జిఆర్‌పి పోలీసులను జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అభినందించారు.

# ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ బాలికల ఇంటర్ విద్యార్థినిలు

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్24,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ప్రథమ సంవత్సరం పరీక్షల ఫలితాల్లో మహబూబాబాద్ ప్రభుత్వ బాలికల కళాశాల విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సొక్కుల సదానందం తెలిపారు. బైపిసి బిభాగంలో తాటి అశ్విత 425/440, ఎంపిసి విభాగంలో డి.సౌజన్య 433/470, జాస్మిన్ 425/470, అంజలి 400/470 జిల్లాస్థాయి ర్యాంకులు సాదించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినిలను కళాశాల అద్యాపక బృందం అభినందించారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలి

మహబూబాబాద్,జూన్24,ప్రభాతవార్త

ప్రైవేట్ మెనెజ్‌మెంట్ డిగ్రీ కళాశాలలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే మంజురు చేయాలని డిగ్రీ కాలేజ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడం వలన కళాశాల నిర్వహణ కష్టతరమైందన్నారు. గత సంవత్సరం ప్రభుత్వం కొన్ని నిధులు విడుదల చేసి ట్రెజరి ద్వారా టోకెన్లు ఇచ్చినా ఇంత వరకు ఆ టోకెన్ల డబ్బులు విడుదల కాకపోవడం వల్ల కళాశాలల నిర్వహణ కోసం, అద్యా పకులు జీతాలు, కళాశాల భవనాల అద్దెలు చెల్లించడంలో యాజమాన్యం తీవ్రమైన ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతు న్నామన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని కోరారు. ఆయన వెంట డాక్టర్ దోలి సత్యనారాయణ, రవినాథ్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# ఎల్‌హెచ్‌పిఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలి

-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయకులు గుగులోతు వెంకట్‌నాయక్

మహబూబాబాద్,జూన్24,ప్రభాతవార్త



ఈ నెల 27న హైద్రాబాద్‌లోని రవీంద్రబారతిలో జరిగే ఎల్‌హెచ్‌పిఎస్ ఆవిర్భావ సభకు గిరిజనులు అధికసంఖ్యలో హాజరుకావాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా నాయకులు గుగులోతు వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గడ్డిగూడెం సంధ్యాతండాలో ఎల్‌హెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు తేజావత్ బెల్లయ్యనాయక్ ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభలో జాతి అభివృద్ధికై అనేక తీర్మాణాలు చేసి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే దిశగా జాతిని సమాయత్త పరిచి జాతి అభివృద్ధి కోసం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సభలో గిరిజన రాష్ట్ర, జాతీయ నాయకులు పాల్గొంటారని అదేవిధంగా ఎమ్మెల్యేలు, ఎంపిలు పాల్గొననున్నందున రాష్ట్రంలోని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌నాయక్, నారాయణనాయక్, వీరన్న, జగన్, లచ్చిరాం, లోక్య, లాలు, గనియా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# టిఎంజెయు వార్షికోత్సవాలను జయప్రదం చేయాలి

కురవి,జూన్24,ప్రభాతవార్త

ఈ నెల 30న టిఎంజెయు వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని తెలంగాణ మాల జర్నలిస్టు యూనియన్ మండల బాధ్యులు గండమాల రోషయ్య తెలిపారు. జిల్లా మాల జర్నలిస్ట్‌ల యూనియన్ జిల్లా అధ్యక్షుడు చందా శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి బేతమల్ల సహాదేవ్, గౌరవ అధ్యక్షుడు బొడ్డు అశోక్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి వార్షికోత్సవంలో జిల్లా మాల జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అనారోగ్యంతో సంఘం ఉపేందర్ మృతి

కురవి,జూన్24,ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన సంఘం ఉపేందర్(36) అనారోగ్య కారణాలతో సోమవారం మృతిచెందాడు. మృతుడు ప్రైవేట్ టీచర్. ఈ మేరకు మాజీ సర్పంచ్, ఎంపిటిసి చిన్నం భాస్కర్, కాంగ్రెస్ నాయకులు నారాయణ రాజేందర్‌కుమార్, ఎర్ర నాగేశ్వర్‌రావు, ఉపేందర్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి ఒదార్చారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

# వీఆర్‌వోల వ్యవస్థను పునరుద్దరించాలి

మరిపెడ,జూన్24,ప్రభాతవార్త



వీఆర్‌వోల వ్యవస్థను పునరుద్దరించి వీఆర్‌వోలను రెవెన్యూశాఖలోనే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని వీఆర్‌వోల సంఘం అధ్యక్షుడు ఎస్.కె యాకుబ్ అన్నారు. సోమవారం ఈ మేరకు జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీఆర్‌వోలను రీఎంప్లాయిమెంట్ పేరుతో లాటరీ విధానంలో ఏకపక్ష నియంతృత్వ దోరణితో రెవెన్యూ శాఖ నుండి వేరువేరు శాఖల్లో బదిలీలు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల హక్కులను కాలరాయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్‌వోలను రెవెన్యూశాఖలోనే కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్‌వోలు ఎస్.కె ఫరీద్‌బాబా, రాజు, అల్లాబాస్, బికారి, ప్రవీణ్, వెంకట్, వెంకన్న, శ్రీనివాస్, రమేష్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి విద్యార్థినికి న్యాయం చేయాలి

మరిపెడ,జూన్24,ప్రభాతవార్త



అర్హులైన విద్యార్థిని విద్యార్థులకు గురుకులాల్లో సీట్లు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి పెద్దబోయిన వీరబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సంఘం ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని సోషల్ వెల్ఫేర్ కార్యాలయంలో అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి సొంత జిల్లాకు ట్రాన్స్‌ఫర్ పెట్టుకున్న విద్యార్థికి వేగవంతంగా ట్రాన్స్‌ఫర్ చేయాలన్నారు. లేనియెడల మారుమూల గ్రామాల నుండి ఇతర జిల్లాలకు వెళ్లడానికి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గురుకులాల్లో ప్రతి తరగతికి 20శాతం అడ్మిషన్‌లు అధికంగా ఇవ్వాలన్నారు. గురుకుల పాఠశాలల్లోని హాస్టల్స్‌కు నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలను కల్పించాలని విద్యార్థులను కోరారు. వసతిగృహాల్లోని విద్యార్థులు వర్షాకాలంలో అనారోగ్యం బారిన పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బచ్చలి కైలాస్, నాగ సుధాకర్, శ్రీధర్, ప్రణయ్ భవన్, వినయ్, శ్రీకాంత్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌షాక్‌తో పాడిగేదె మృతి

బయ్యారం,జూన్24,ప్రభాతవార్త



మండలంలోని చంచుబంధం తండాలో రైతు ధరావత్ నరేష్‌కు చెందిన పాడి గేదె సోమ వారం విద్యుదా ఘాతంతో మృతిచెందింది. మేతకు వెళ్లగా గాలివానకు వ్యవసాయబావి వద్ద తెగిపడిన విద్యుత్ తీగెలు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. గేదె విలువ సుమారు 80వేలు ఉంటుందని ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు వేడుకుంటున్నాడు.

## తుమ్మ చెట్లు నరికిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

నెక్కొండ,జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని పెద్దకొర్పోలు గ్రామ శివారు చెరువు కట్టపై ఉన్న తుమ్మ చెట్లను నరికి ఇష్టానుసారంగా అమ్ముకున్న స్థానిక ఎంపీటీసీ కర్ర సుకన్య భర్త చెన్నారెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఇందుకు బాధ్యత వహిస్తూ తక్షణమే ఎంపీటీసీ పదవికి రాజీనామా చేయాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ డిమాండ్ చేశారు.తుమ్మ చెట్ల నరికివేత పై గ్రామంలోని గొల్ల,కురుమలు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా కార్యదర్శి మధుకర్ చెరువు కట్టపై ఉన్న తుమ్మ చెట్లను పరిశీలించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని చెరువు కట్టకు సంబంధించిన తుమ్మ చెట్లను గ్రామ పంచాయతీలో ఎలాంటి తీర్మానం లేకుండా ఇష్టానుసారంగా రూ.25వేలకు అమ్ముకున్నాడని ఆరోపించారు.ఇదే విషయాన్ని స్థానిక గొల్ల కురుమలు తమ గొర్రెలు,మేకలు మేత కోసం ఉండే చెట్లను నరకవద్దని అభ్యంతరం చెప్పిన గొల్ల కురుమలపై ఎంపీటీసీ భర్త చెన్నారెడ్డి దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదని హెచ్చరించారు.తుమ్మ చెట్ల జోలికి వస్తే ఊరుకునేది లేదని,ఇదే విషయంపై స్థానిక తాసీల్దార్, ఎస్సై, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లకు ఫిర్యాదు చేశారు.కాగా గత ప్రభుత్వం గొర్రెల,మేకల పెంపకందారులకు మూగజీవాల మేత కోసం తుమ్మ చెట్ల కొమ్మలు నరికేందుకు హక్కు కల్పించిన జీఓ కాపీలను జతపరిచి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎస్సై, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలోని చెట్లను నరకడం పై తక్షనమే విచారణ చేపట్టి నరికిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గొల్ల కురు పెద్దలు నాయకులు గడ్డల సతీష్, దయ్యాల ఐలయ్య, దయ్యాల వెంకన్న, భిక్షపతి, కొమురయ్య, బోయినప కట్టయ్య, బుదుగొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యోదయ పాఠశాల విద్యార్థిని విజయకేతనం

నెక్కొండ, జూన్ 24,ప్రభాతవార్త



నెక్కొండ మండలంలోని విద్యోదయ పాఠశాల విద్యార్థిని విజయకేతనం పాలిటెక్నిక్ 2024 ఎంట్రన్స్ పరీక్షల్లో ఎండి అర్షియా జాబిన్ వరంగల్ జిల్లా నందు ప్రథమ ర్యాంక్ సాధించింది.ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి అభినందిస్తూ కష్టపడి కాదు ఇష్టంతో చదివితే జీవితం నందు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల కరస్పాండెంట్ చల్లా నాగార్జున రెడ్డి, పాఠశాల డైరెక్టర్ చల్లా పారిజాతం, ఇన్చార్జి,ప్రిన్సిపాల్ ఎండి షరీఫ్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సత్కరించారు.

## బోడతండాలో సైడు కాలువ పనులు ప్రారంభం

చెన్నారావుపేట, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని చెరువుకొమ్ముతండా గ్రామ పరిధిలోని బోడ తండాలో సోమవారం సైడు కాల్వ నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. 15వ ఆర్థిక సంఘం ద్వారా జిల్లా పరిషత్ నిధులు రూ.3లక్షల వ్యయంతో చేపట్టనున్న పనులను జడ్పిటిసి పత్తినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాగా తండాలో పనులు ప్రారంభించడం పట్ల తండావాసులు సంతోషం వ్యక్తం చేసి జడ్పిటిసికి కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు బద్దునాయక్ హరిశంకర్, సోషల్‌మీడియా ఇంచార్జి మోడెం మురళీనాయక్, కొర్ర హరిసింగ్, మోహన్, వెంకన్న, సుమన్, బద్రు తదితరులు పాల్గొన్నారు.

## స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలి

నల్లబెల్లి, జూన్ 24, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రెండు లక్షల రైతు రుణమాఫీని, రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్లోకి వెంటనే జమ చేసి మాట నిలబెట్టుకోవాలని ఏఐకెఎఫ్ జిల్లా నాయకులు దామ సాంబయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగ ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రెండు లక్షల రైతు రుణమాఫీని, రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్లోకి వెంటనే జమ చేసి మాట నిలబెట్టుకోవాలని కోరారు. నల్లబెల్లి మండలం తహసీల్దార్‌కి ఆల్ఇండియా కిసాన్ ఫెడరేషన్(ఏఐకెఎఫ్) ఆధ్వర్యంలో రైతంగానికి సంబంధిచిన పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగ పరిస్థితి చాలా అధ్వానంగా ఉన్నదని, రైతుల కష్టాలు, నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలని లేని యెడల రైతు ఉద్యమాలను బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ మండల నాయకులు నాగెల్లి యోసెబో, కొత్తగొల్ల రాజయ్య, శ్రీకాంత్, సాంబయ్య, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

చెన్నారావుపేట, జూన్ 24, ప్రభాతవార్త



మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు ఆదివారం రాత్రి పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రూపాయలు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మంజూరి చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు పులివేరు రాజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు అమలు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి తూటి పావని-రమేష్, మాజీ ఉపసర్పంచ్ బానోతు వీరన్ననాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగల అరెస్ట్

### -అశ్వాపురం సీఐ అశోక్‌రెడ్డి

అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 24 :

తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్‌చేస్తూ రాత్రి సమయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అశ్వాపురం పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. అశ్వాపురం సీఐ జి.అశోక్‌రెడ్డి సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. పట్టుబడిన మణుగూరు మండలం విఠల్‌రావునగర్‌కు చెందిన గంటా ప్రవీణ్‌కుమార్, గంటా జగదీష్‌కుమార్‌లు ఇద్దరు కలిసి అశ్వాపురం, మణుగూరు, భద్రాచలం తదితర ప్రాంతాలలో గతంలో అనేక దొంగతనాలకు పాల్పడ్డారు. సోమవారం అశ్వాపురం మండల కేంద్రంలోని టీడీపీ సెంటర్‌లో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులను చూసి పారిపోతున్న వారిని పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. ఈ నెల 19న మండలంలోని మిట్టగూడెం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కుంజా భిక్షం సతీమణి కుంజా రాణి ఇంటికి తాళం వేసి ఉండడంతో తాళం పగలగొట్టి కొంత నగదును దొంగిలించినట్లు అంగీకరించారని, దీంతో వీరి వద్ద నుంచి కొంత సొత్తును స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై తిరుపతిరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## నీట్ పేపర్ లీకేజికి ప్రధాని బాధ్యత వహించాలి: కర్నాటి పార్వతమ్మ

నర్సంపేట, జూన్ 24 ప్రభాతవార్త



దేశవ్యా ప్తంగా సంచ లనం రేకెత్తిస్తున్న నీట్ పేపర్ లీకేజికి ప్రధానమంత్రి మోడిదే పూర్తి బాధ్యతని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అన్నారు. నీట్ పేపర్‌లీకేజిపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావుతో కలిసి జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ కార్యచరణ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతమ్మ ప్రభాతవార్తతో మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజి వల్ల దేశంలో 24లక్షల మంది విద్యార్థులు ఎంతో బాధపడుతున్నారని దీనికి ప్రధాని కారణం ప్రధాని మోడియే కారణమన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనను నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఈ నెల 26, 27తేదీల్లో క్రీడా పాఠశాలల ఎంపికలు

### - మణుగూరు ఎంఈవో వి.వీరస్వామి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 24 :

ఈ నెల 26, 27తేదీల్లో పినపాక నియోజకవర్గంలోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, కరకగూడెం మండలాల క్రీడా పాఠశాలల ఎంపికలు నిర్వహించనున్నట్లు మణుగూరు ఎంఈవో వి.వీరస్వామి తెలిపారు. ఆయన సోమవారం మణుగూరు ఎంఈవో కార్యాలయంలో క్రీడా ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న కరకగూడెం, పినపాక మండలాల క్రీడాపాఠశాలల ఎంపికలను పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 27న మణుగూరు మండలంలో క్రీడా పాఠశాలల ఎంపికను మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు, అశ్వాపురం మండల క్రీడా పాఠశాలల ఎంపికను మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబడుతుందన్నారు. ఈ క్రీడా పోటీల్లో పాల్గొననున్న క్రీడాకారులు పుట్టినతేదీ సర్టిఫికెట్లు తీసుకొని రావాలన్నారు. 2015 సెప్టెంబర్ 31 నుండి 2016 ఆగస్టు 31 లో పుట్టి ఉండి 2024 ఆగస్టు 31నాటికి 3వ తరగతి పూర్తిచేసి 4వ తరగతి చదువుతూ ఉండాలన్నారు. స్టడీ సర్టిఫికెట్, ఆధార్‌కార్డు, రెండు పాస్‌ఫోటోలతో ఉదయం 10గంటలకల్లా ఆయా పాఠశాలల వేదికల నందు క్రీడాకారులు హాజరుకావాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రాజాపేటలో సాంప్రదాయంగా లక్ష లక్ష్మీ గణపతి హోమం

### -బ్రహ్మశ్రీ తీగుళ్ల శ్రీనివాస శర్మచే నిర్వహణ
### -నేడు మహా పూర్ణాహుతిలో ముగియనున్న పాంచ్చాహ్నిక హోమం



రాజాపేట ప్రభాతవార్త: అత్యంత మహిమగల శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో లక్షల లక్ష్మీ గణపతి భవనం నాల్గవ రోజు సోమవారం అత్యంత భక్తిశ్రద్ధలతో సాగింది. లక్ష్మీ గణపతి ఉపాసకులు బ్రహ్మశ్రీ త్రిగుళ్ళ శ్రీనివాస శర్మచే రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నాలుగోరోజు సోమవారం పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము సాంప్రదాయ బద్ధంగా కొనసాగింది. బ్రహ్మాది దేవతలు ఎల్లరు సకల కార్యక్రమముల ప్రారంభమునకు ముందు ఏ దేవుని పూజించి కృతార్థులు కాగలిగినారో అట్టి గజవదనుని అనుగ్రహము వలన మందిరం చేయు సకల కార్యక్రమములు నిర్విఘ్నముగా కొనసాగి ఐశ్వర్య సిద్ధి కలగాలని సకలజనులు సుఖశాంతులతో వర్ధిల్లాలి అనే సత్సంకల్పంతో లోకకళ్యాణార్థం సకల దేవతా నిలయం అయిన రామకృష్ణ సాయి మందిరంలో పాంచాహ్నిక దీక్షతో లక్ష లక్ష్మీ గణపతి హవనము జ్యేష్ఠ మాసంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ తెలిపారు. జ్యేష్ఠ శుద్ధ చతుర్దశి 21వ తేదీ నుండి 25వ తేదీ జేష్ఠ బహుళ చవితి(సంకష్టహర చతుర్థి) మంగళవారం వరకు ఐదు రోజులపాటు జరగనున్నట్లు వివరించారు. 4వ రోజు సోమవారం ఉదయం 6 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. లక్ష్మీ గణపతి మూల మంత్ర హవనములు, స్థాపిత దేవత పూజలు జరిగాయి. సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి పంచామృత అభిషేకం, ప్రదోషకాల పూజ గరిక పూజ ఏకవింశతి మోదక సమర్పణ మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాసులు అన్నపూర్ణ, బెజుగం నాగభూషణం రితిక, బెజుగం చంద్రశేఖర్ స్వప్న, ఇమ్మడి శ్రీనివాసులు, శ్రీదేవి, బెజుగం లింగమూర్తి లావణ్య, నంగునూరి రాజు రితిక, నంగునూరు సోమయ్య ప్రణవి, బెజుగం శ్రీనివాసులు రాజేశ్వరి, బిరు మురళి అమృత, బ్రిరు పాండు వాని, జమలాపురం అశోక్, శ్రీనివాసులు స్వరూప, ఆలయ ట్రస్ట్ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టు అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు తెలిపారు. ముగింపు రోజు మంగళవారం సంకటహర చతుర్థి సందర్భంగా హోమము, మహా పూర్ణాహుతి, కలశ ఉద్వసన పల్లకి సేవ అన్నదానం తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం ఉంటుందని చెప్పారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# తెభనికాసం రాష్ట్ర నాయకులు నీలా అర్జున్‌కు పలువురి ఘన నివాళులు


రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం(ఐఎఫ్‌టియు) రాష్ట్ర నాయకులు నీల అర్జున్ ప్రమాదవశాత్తు మరణించగా సోమవారం మృతికి ఐఎఫ్టిఅయు అనుబంధం తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాదంశెట్టి నాగేశ్వరరావు, జి.అనురాధ సంతాపం తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల కోసం జరిగిన ఆందోళనలు ఉద్యమాలు నీలా అర్జున్ ఎంతో చురుకైన పాత్రను పోషించాడని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం అమలు కోసం కృషి చేస్తూనే యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించాడని అర్జున్ హమాలి భవన నిర్మాణ, ఆటో, మోటారు, గ్రామ పంచాయతీ, మున్సిపల్ తదితర రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశాడని తెలిపారు. గత రెండు సంవత్సరాల క్రితం తెలంగాణ భవన నిర్మాణం కార్మిక సంఘం(ఐఎఫ్‌టియు) రాష్ట్ర నాయకుడిగా ఎన్నికైన నీలా అర్జున్ జిల్లాలో ఐఎఫ్‌టియు భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడం కోసం ఎంతో కృషి చేశారని నాగేశ్వరరావు అనురాధలు తెలిపారు. కార్మిక ఉద్యమంలో ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఎఫ్‌టియు అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారిన శక్తుల నుండి ఉద్యమాన్ని రక్షించడంలో ముందున్నాడని తెలిపారు. కామ్రేడ్ నీలా అర్జున్ ఆకస్మిక మరణం వల్ల తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు, ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐఎఫ్‌టియు పురోగతికి తీవ్ర నష్టకరమని తెలిపారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్



తుంగతుర్తి, జూన్ 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధనకై అలుపెరగని పోరాటం చేసిన ధీరుడు, పేదల పెన్నిధి, ఆపద్బాంధవుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఒకేసారి రూ.2లక్షల రుణమాఫీ ఈ క్యాబినేట్‌తో ఆమోదం తెలపడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు మంత్రి పదవులు రావడం మాజీ మంత్రి దామోదర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సహకారంతో జోరుగా ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఏది ఏమైనా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మనస్పూర్తిగా కోరుకుంటూ, తుంగతుర్తి నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుటకు నాంది పలుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రూ.2లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల కాంగ్రెస్ యువనాయకుల హర్షం

తుంగతుర్తి, జూన్ 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ది కాలం తరువాత ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీకి ఆమోదం చేసిన సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండగడుపుల నవీన్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో సీనియర్ రిపోర్టర్ ఒరుగంటి శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పాల్గొని శాలువాతో ఘనంగా సన్మానించారు. గత ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయకుండా మొండి బకాయిలు కింద వేసి రైతు మరణాలకు కారకులయ్యారని దుయ్యబట్టారు. ధరణి ద్వారా అసలైన రైతులకు కాకుండా భూస్వాములు వేల కోట్లు దండుకున్నారన్నారు. రైతును రాజును చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో పేద ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇళ్లను ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, బొంకూరి శివాజీ, దంతాలపల్లి మనోజ్ పాల్గొన్నారు.



# మేడికుంటపల్లి మదర్ డైయిరీ చైర్మన్‌గా పన్నాల విఠల్ రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త: మోటకొండూరు మండల పరిధిలోని మేడికుంటపల్లి గ్రామంలో మదర్ డైయిరీ చైర్మన్‌గా పన్నాల విఠల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి భాస్కరుని రఘునాథరాజు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొత్తపేట చిన్న చంద్రయ్య, పెద్ద చంద్రయ్య, జక్క రాంరెడ్డి, పన్నాల ప్రభాకర్ రెడ్డి, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

# ఎంఈఎఫ్ యాదాద్రి జిల్లా ఇన్చార్జిగా ఇంజ మహేష్ మాదిగ

రాజాపేట ప్రభాతవార్త:



ఎంఈఎఫ్(మాదిగ ఉద్యోగుల సమాఖ్య) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యవర్గ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఈఎఫ్, ఇన్చార్జిగా యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఇంజ మహేష్ మాదిగని తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్ ప్రసాద్ మాదిగ ఉద్యోగుల సమైక్య, రాష్ట్ర అధ్యక్షులు మచ్చ దేవేందర్ ప్రసాద్ మాదిగ ప్రకటించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, రాష్ట్ర ఎంఈఎఫ్ నాయకులకు గట్టు మల్లయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి, ఎమ్మెస్‌ఎఫ్ నాయకులకు ఇంజ మహేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


# మల్ల గూడెం పాల సొసైటీ చైర్మన్‌గా బాలరాజు రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం మల్లగూడెం పాల సంఘం ఎన్నికల నిర్వహించగా డైరెక్టర్లుగా జన్నేపల్లి బాలరాజు రెడ్డి, మాలి మాధవరెడ్డి గొడుగు రాజులను ఎన్నుకొని ఆదివారం అధ్యక్షునిగా జన్నపల్లి బాలరాజు రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో మాజీ సర్పంచ్ గొడుగు రాజు మధుసూదన్ రెడ్డి, నీళ్ల కుమార్, శ్రీనివాస్, గొట్టం రవీందర్ రెడ్డి, మోర సత్యనారాయణ, గొడుగు పెద్ద కిష్టయ్య, నీళ్ల జహంగీర్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనుల అండ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి



తుర్కపల్లి ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బడుగు బలహీన వర్గాలకు అండ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవిని ఇవ్వాలని ఓబీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పుల ఐలయ్య విజ్ఞప్తి చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రతినిధిగా యువతం నాయకుని ఐలయ్యకు అవకాశం దక్కాలని ఆయన చెప్పారు. ఆలేరు ప్రాంత సమగ్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ సిఎం రేవంత్ రెడ్డి ఐలయ్యకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని, నియోజకవర్గ ప్రజలంతా ఐలన్నను మంత్రి హోదాలో చూడాలని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు.

# పిఎంపి, ఆర్ఎంపిలు స్థాయికి మించి వైద్యం చేయరాదు

## -అబార్షన్‌లను ప్రొత్సహిస్తే కఠిన చర్యలు
## -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి



మహబూబాబాద్,జూన్24,ప్రభాతవార్త

పిఎంపి, ఆర్ఎంపిలు స్థాయికి మంచి వైద్యం చేయరాదని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. సోమవారం ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో అబార్షన్‌లను ప్రొత్స హించరాదన్నారు. అర్హత లేకున్నా ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్‌లు నిర్వహించరాదని సూచించారు. అలా ఒక్కరిద్దరు చేసే పని వల్ల మొత్తం వ్యవస్థకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు. రోగ నిర్ధారణ చేసి వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు పంపాలన్నారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసు పత్రిలో నిపుణులైన వైద్యులు ఉన్నారని మెరుగైన వైద్యం లభిస్తుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో ఆడపిల్లల శాతం తక్కువగా ఉన్నందున అబార్షన్లను ప్రొత్స హించరాదని ఎవరైనా అబార్షన్ చేసినట్లు తెలిస్తే చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, ఆర్ఎంపి,పిఎంపి అసోసియేషన్ జిల్లా కార్య దర్శి కళాధర్‌రాజు, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ నజీర్ అహ్మద్, రాష్ట్ర ఉపా ధ్యక్షులు ఎస్.డి సర్వర్, ఇసి మెంబర్ బీముడు, జిల్లాలోని అన్నిమండలాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్సవం



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

ఈ నెల 26వ తేదిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్స వం సందర్భంగా హనుమకొండ అదాలత్ కూడలి నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 26వ తేదిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ దినోత్స వం నేపథ్యంలో సాక్ష్యం స్పష్టంగా ఉంది. నివారణే పెట్టుబడి అనే ఇతివృత్తంతంతో నిర్వహించనున్న కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి మధురిమ మాట్లాడుతూ 26వ తేదిన అదాలత్ కూడలి వద్ద విద్యార్థులతో మానవహారం అనంతరం కలెక్టరేట్ వరకు జరిగే ర్యాలీని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు, హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి గోపాల్, ఇతర శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అధికారులు సమయపాలన పాటిస్తూ అంకితభావంతో పనిచేయాలి

మొదటి పేజి తరువాయి



అనంతరం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రజావాణి దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రధానంగా సీఎం ప్రజావాణి దరఖాస్తుల కింద జిల్లాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికై అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎక్కువగా రెవెన్యూ శాఖకు చెందినవే అని, వాటిని త్వరగా పరిష్కరించి మండలాల వారీగా నివేదికను సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాకు చెందినవి మొత్తం ఏడు ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించే ఏజెన్సీ లు ఉన్నాయని, వాటికి సంబంధించి అన్ని శాఖల వారీగా ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగులకు చెందిన ఈపీఎఫ్ జీతాలు, ఈఎస్ఐ వంటివి సరైన సమయానికి అందు తున్నాయా అనేది పర్యవేక్షించి రెండు రోజుల్లోగా నివేదికను సమ ర్పించాలని స్పష్టం చేశారు. అలాగే అధికారు లందరూ ప్రతీరోజు సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని, అటెండెన్స్ సరైన విధంగా నిర్వ హించాలని, ఫీల్డ్ పర్య వేక్షణకు వెళ్లితే రిజిస్టర్‌లలో నమోదు చేయాలని సూచి ంచారు. అనంతరం ఐడీఓసీ కార్యాల యాన్ని పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సి న బాధ్యత మనందరిపై ఉందని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించి మొక్కలను నాటి పెంచాలని, వాటి సంరక్షణకు తగుచర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతీ విద్యార్థి విద్యార్థినీ స్క్రీనింగ్ రిపోర్టును అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీక్షలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌లో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగా ప్రజావాణిలో 71 ఆర్జీలను స్వీకరించినట్లు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. వచ్చిన ఆర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. అదేవిధంగా ఆర్జీలు పెండింగ్‌లో లేకుండా నోటీసులు జారీచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ సమీక్షించి అప్పటికప్పుడు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సి న చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదే శించారు. ఎటువంటి అలసత్వం వహించరాదని, పెండింగ్‌లో లేకుండా ఎప్పట ికప్పుడు పరిష్కరించాలని సూచించారు.జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌కు చెందిన భూక్యవిజయ, గుగులోతు జ్యోతి కిరాణ దుకాణానికి ట్రాకార్ కార్పోరేషన్ లోనుకింద సబ్సి డీ విడుదల చేయుట గురించి ట్రైబల్ శాఖకు సంబంధించి వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా చిల్పూరు మండలం మల్కాపురం, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ, రఘునాతపల్లి మండలం కంచనపల్లి, దేవరుప్పుల మండలం చౌడూరు గ్రామలకు చెందిన బాధితులు వివిధ సమస్యలపై కలెక్టర్‌కు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ప్రజావాణిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, డీడబ్ల్యుఓ జయంతి, డీపీఓ వినోద్‌కుమార్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులు ఈకేవైసి చేయించుకోవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్24,ప్రభాతవార్త

జిల్లాలోని హెచ్.పి గ్యాస్ వినియోగదారులంతా తప్పకుండా ఈకేవైసి చేయించుకోవాలని హెచ్‌పి గ్యాస్ డీలర్ జి.సురేష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కొత్త నిబందనల మేరకు ప్రభుత్వ ఉద్యోగులతో సహా వినియోగదారులందరూ ప్రస్తుతం గ్యాస్‌ను వాడుకుంటున్నట్లుగా ధృవీకరణ కోసం ఈ కేవైసి, వినియోగదారుల భద్రత దృష్ట్యా సెఫ్టి చెక్ చేయించుకోవాలని సూచించారు. హెచ్‌పి గ్యాస్ ప్రతినిధులు వినియోగదారుల ఇండ్లకు వచ్చి ఈకేవైసి, సెఫ్టి చెక్ చేస్తారని వారికి సహకరించాలని కోరారు. సెఫ్టి చెక్ చేసే సమయంలో వినియోగదారుల మొబైల్‌కు ఒటిపి వస్తుందని దానిని కంపెనీ ప్రతినిధులకు తెలుపాలన్నారు. గ్యాస్ కార్యాలయానికి గ్యాస్ పాస్‌బుక్, ఆధార్‌కార్డుతో వచ్చినా వారికి ఈకేవైసి చేస్తామన్నారు. సెప్లి చెక్‌చేసే సమయంలో ప్రతి ఐదు సంవత్స రాలకు ఒకసారి సురక్ష పైప్‌ను మార్చుకోవాలని ఇందుకోసం రూ.150 చెల్లించాలన్నారు. ఈకేవైసి చేయించుకోని వారికి గ్యాస్ సరఫరా నిలిపివేసే అవకాశం ఉందన్నారు. ప్రతి వినియోగదారుడు తన రిజిస్టర్ మోబైల్ ద్వారా గ్యాస్ బుక్‌చేసుకోవాలని బుక్ చేసుకున్న వారికి 24గంటల్లోనే గ్యాస్ సరఫరా చేయబడునని తెలిపారు.

# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్,జూన్24,ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ప్రజావాణి ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. సోమవారం జిల్లాలోని కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేవిధంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జిల్లా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో పెన్షన్, ధరణి తదితర సమస్యలపై మొత్తం 173ధరఖాస్తులు వచ్చాయన్నారు. వాటిని పరిష్కార నిమిత్తం సంబందిత శాఖల అధికారులకు అందజేసి సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ఈ గ్రీవెన్స్‌లో సీఈవో నర్మద, డిడబ్ల్యూవో వరలక్ష్మి, సంబందిత జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని సీఎంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:



ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ని తెలంగాణ పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యు రాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి వరంగల్‌కి మంజూరు అయిన సైనిక్ స్కూల్‌ను పాత పద్దతిలోనే(పాత విధి విదానాలతోనే) పనులు ప్రారం భించాలని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య వినతిపత్రం అందజేశారు.దీనిపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారు.

# కొత్త చట్టాలపై పోలీస్‌లకు శిక్షణ తరగతులు

వరంగల్, ప్రభాతవార్త:

వచ్చే నెల జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలపై పోలీస్ అధికారులు, సిబ్బందికీ అవగాహన కోసం వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో కొత్త చట్టాలపై అవగాహన కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి. ఈనెల 6వ తేదీ నుండి ప్రారంభమైన ఈ శిక్షణ తరగతుల్లో ఇప్పటి వరకు 740 మంది పోలీస్ అధికారులు శిక్షణ పొందారు. ఈ శిక్షణ తరగతులు ఈనెల 30న ముగుస్తాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగబాబు, శాయంపేట ఎస్ఐ దేవేందర్, మనీషా రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐలు రామారావు, యుగంధర్, ఉమాకాంత్, రవి, పరుశురాంతో పాటు హనుమకొండ, కాజీపేట్ ట్రాఫిక్, హనుమకొండ డివిజనల్ పోలీసులు పాల్గొన్నారు.